18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 10 ఏప్రిల్ 2025 | పేజీలు 16

# ఏమిరా.. గంగరాజూ..!

- వరుడు ఒక్కడే... వధువులు ఇద్దరు! - మైనర్ బాలికల మెడలో గుదిబండ!
- ఇద్దరికీ ఒకే ముహూర్తంలో తాళి కట్టాలనుకున్నాడు - ఎస్పీ రత్న, ఐసీడీఎస్ అధికారుల సీరియస్
- పెళ్లి పత్రికలు.. ఫంక్షన్ హాల్... అర్చకుడు.. అన్నీ రెడీ..
- ఇంతలో.. డామిట్.. కథ అడ్డం తిరిగింది - పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినా వినని వరుడు
- ఎట్టకేలకు కేసు నమోదు.. ఆగిన బాల్య వివాహం



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వంద అబద్ధాలు ఆడినా పర్వాలేదు కానీ.. ఒక పెళ్లి చేయమన్నారు పెద్దలు. ఇది ఒకప్పటి మాట. అందుకేనేమో.. ఇద్దరు మైనర్ బాలికల మెడలో ఒకే ముహూర్తంలో తాళి కట్టాలనుకున్నాడు ఓ యువకుడు. మామూలుగా అనుకున్నవన్నీ సవ్యంగా సాగితేనే ఒక పెళ్లి చేయడం గగనం. అలాంటిది... ఇద్దరు మైనర్ బాలికలను 25 ఏళ్ల ఓ యువకుడికి ఇచ్చి పెళ్లి చేయాలని ఇరుపక్షాల పెద్దలు

మిగతా 2లో

# నిరుపేదలే టార్గెట్‌గా.. మెహరాజ్ మోసాలు !




- లేని స్థలాలు ఉన్నట్లుగా పలువురికి రిజిస్ట్రేషన్లు..
- ఏమీ పాలు పోక బిక్క మొహం వేస్తున్న బాధితులు..
- అక్రమ సొమ్ముతో విలాస జీవితంలో ఆ అవినీతి రాజు..
- నేడో రేపో జిల్లా ఎస్పీకి ఫిర్యాదుకు బాధితులు సన్నద్ధం..

ఈ మోహారాజు ఎన్ని మోసాలు చేసినా తనను ఎవరు ఏమి చేయలేరనే అహం ఆయనలో నిండిపోయిందని తెలిసింది. జిల్లాలోని పలువురు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సైతం ఆయన మాటే వేదంగా విధులు నిర్వహిస్తున్నారని, ఎంతమంది నిరుపేదలకు మోసం చేసినా తనను ఎవరు ఏమి చేయలేరనే ఆయన పలికే గంభీరపు మాటలు బాధితులను సైతం ఆలోచనలో పడేస్తున్నాయని తెలిసింది.

**అనంతపురం, మేజర్ న్యూస్ ( నెట్వర్క్) :** మోసం.. ఏ బాధితుడిని టచ్ చేసినా కళ్ళల్లో కన్నీళ్లే. ఆ బాధలు విన్న వారికి సైతం ఆ మోసపు మెహరాజ్ మక్కెల్లు విరగకొడదామా అన్నంత కోపం రావాల్సిందే. ఈ మోహారాజు ఎన్ని మోసాలు చేసినా తనను ఎవరు ఏమి చేయలేరనే అహం ఆయనలో నిండిపోయిందని తెలిసింది. జిల్లాలోని పలువురు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సైతం ఆయన మాటే వేదంగా విధులు నిర్వహిస్తున్నారని, ఎంతమంది నిరుపేదలకు మోసం చేసినా తనను ఎవరు ఏమి చేయలేరనే ఆయన పలికే గంభీరపు మాటలు బాధితులను సైతం ఆలోచనలో పడేస్తున్నాయని తెలిసింది.

### ఈ మెహరాజ్ చేసిన మోసాలు మచ్చుకి ఒకటి పరిశీలిస్తే...

అనంతపురం నగర కేంద్రంలోని రాణి నగర్ కు చెందినవాడట ఈ ఎల్లనూరు మెహరాజ్ హుస్సేన్. వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అమాయకపు పేదలనే టార్గెట్ చేస్తూ వారి ద్వారా అక్రమంగా సంపాదించిన రూ. కోట్లాది రూపాయలతో విలాసవంతమైన అపార్ట్మెంట్ లు పలుచోట్ల నిర్మించుకుని ఎవరు ఏమి చేయలేరనే ధైర్యంతో జీవిస్తున్నాడని తెలిసింది. మోసాల్లో భాగంగానే ఏ నారాయణ పురం పంచాయతీ పాపంపేట సర్వే

మిగతా 4లో




# విజృంభిస్తున్న సైబర్ నేరగాళ్లు..

- రోజురోజుకూ పెరుగుతున్న నేరాలు
- తస్మాత్ జాగ్రత్త అంటూ పోలీస్ శాఖ అవగాహన కల్పిస్తున్నా ఫలితం శూన్యం

**బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం కరువు జిల్లాను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు పోలీస్ శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు తస్మాత్ జాగ్రత్త అంటూ అవగాహన కల్పిస్తున్నా సైబర్ నేరగాళ్లు మాత్రం విజృంభిస్తూనే ఉన్నారు. ఏ రోజుకు ఆరోజు తగ్గేదేలే అన్నట్లుగా నేరాలు పెంచుతూనే ఉన్నారు. ఇటీవల జరిగిన ఓ సంఘటన మచ్చుకి ఒకటి పరిశీలిస్తే..

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఒక మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని తన అకౌంటు నుంచి 29 వేల రూపాయలను వారికి పంపించడం జరిగింది. ఈ సైబర్ నేరగాళు వల్ల జాబ్‌చార్ట్ పైన మేము కమిషనర్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నాము అని మన డ్యూటీ చార్ట్ గురించి అడిగేటప్పటికీ ఆమె చాలా భయపడిపోయి నిజంగానే కమిషనర్ ఆఫీస్ నుంచి ఫోన్ చేశారనుకుని తనను ఉద్యోగంలో నుంచి తొలగిస్తారని భయపడి, తన అకౌంట్ నుంచి డబ్బులను వారికి ఫోన్ పే ద్వారా పంపించడం జరిగింది. తర్వాత సిబ్బందికి తెలిసి ఇవి సైబర్ నేరగాల్లో చేసే మోసాలను

మిగతా 2లో

# మొదటి సంవత్సరంలోనే పనులన్నీ పూర్తి చేయాలన్నదే లక్ష్యం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతూకంలో ముందుకు తీసుకెళ్తున్నాం
- మంత్రి పయ్యావుల కేశవ్ - బెలుగుప్పలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్ కుమార్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుని పని చేస్తున్నామని, 70 రోజుల్లో హంద్రీనీవా కాలువ వెడల్పును పూర్తి చేయాలని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం బెలుగుప్ప మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపం పక్కన ఉన్న స్థలంలో మండల స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొని ప్రజల నుంచి 713 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రాజెక్టు అయిన హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని 3,800 కోట్ల నిధులతో మొదటి, రెండవ దశలలో మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలోని గోళ్ళ నుంచి బెలుగుప్పకు వచ్చే రహదారికి నిధులు మంజూరు చేశామని, కాలువపల్లి నుంచి జీడిపల్లికి వచ్చే రోడ్డు,




బూదిగుమ్మ, కోనాపురం కావచ్చు, ఇంకా చేయాల్సినవి ఎన్నో ఉన్నాయని, అనేక సమస్యలను పరిష్కారం చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పరిధిలో లోప పోషణ రహిత అనంత, ఏడవ పౌష్టికాహార పక్షోత్సవం పోస్టర్లను మంత్రి, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి చదువుతున్న కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థినీలకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఎంపిపి పెద్దన్న, సర్పంచ్ సాలీబాయి, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఎంపీటీసీ శకుంతలమ్మ, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్%డ%బి ఎస్ఈ రాజగోపాల్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పరిషత్ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పరీక్షల కోసం ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ

హిందూపురం మేజర్ న్యూస్ : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్-లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. టెట్ (టీచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షల్లో అర్హత సాధించిన వారికి శ్రీ సత్య సాయి జిల్లా వాసులకు మాత్రమే బి.సి, ఈడబ్ల్యుఎస్ (ఈ బి సి) కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించబడును. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు. టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుదురు. ఈ శిక్షణ కొరకు మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు చేసుకోవలెనని తెలియజేశారు. శ్రీ సత్య సాయి జిల్లా, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎస్. నిర్మలా జ్యోతి, ఏ బి సి డబ్ల్యు సుబ్బరాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

## పౌష్టికాహారంతోనే గర్భిణుల రక్తహీనత నియంత్రణ

### - పక్షోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం గర్భిణుల రక్తహీనతను నియంత్రించేందుకు దోహదప డుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలోని కొంతానపల్లి గ్రామంలోని రెండు అంగన్ వాడీ కేంద్రాల్లో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూపర్ వైజర్ ఈశ్వరమ్మ బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే పిల్లల తల్లులకు ముర్రుపాల గురించి తెలియజేశారు. 6 నెలల పిల్లల వరకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, గర్భవతి గా పేరు నమోదు అయినప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చు వరకు వెయ్యి రోజుల సంరక్షణ గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు అరుణ, గంగమ్మ, మరియు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## కూడేరు ఏపీవోగా పోలేరయ్య



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల ఉపాధి హామీ ఏపీవోగా పోలేరయ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన బుక్కరాయసముద్రం మండలంలో ఏపీఓ గా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో కూడేరు మండలానికి వచ్చారు. కూడేర్ లో పనిచేస్తున్న ఏపీవో తులసి ప్రసాద్ ఉరవకొండ మండలానికి బదిలీ అయ్యారు. కూడేరు మండలంలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ రాప్తాడుకు బదిలీపై వెళ్లారు. టెక్నికల్ అసిస్టెంట్ సుగుణ గార్లదిన్నె కు బదిలీపై వెళ్లారు. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రవి సింగనమలకు బదిలీపై వెళ్లారు. కంప్యూటర్ ఆపరేటర్ గీతావాణి కంబదూర్ కు కు బదిలీపై వెళ్లారు


## ఆన్లైన్ లింకు ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు మెగా డీఎస్సీకు ఉచిత శిక్షణ

### - జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు సుమన జయంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మెగా డీఎస్సీ పరీక్షలు రాయనున్న జిల్లాలని బీసీ ,ఎస్సీ, ఎస్టీ ,ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఆన్లైన్ లింకు ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు, ఈ శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ జిల్లా సంచాలకులు సుమన జయంతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.సి, మైనారిటీ, ఎస్సీ, ఎస్టి, ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు టెట్ (టీచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షల్లో అర్హత సాధించిన అనంతపురము జిల్లాకు చెందిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయములో గాని, ఫోన్ నెంబరు ద్వారా 08554-275575 సంప్రదించగలరని సంచాలకులు తెలిపారు.

## వెల్డన్.. శ్రీరామ బైక్ ర్యాలీ సూపర్ సక్సెస్..

### శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ శబరి వరప్రసాద్, సభ్యులు భవాని రవికుమార్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కుని అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన శ్రీరామ భారీ బైక్ ర్యాలీ సూపర్ సక్సెస్ కావడం పట్ల వెల్డన్ అంటూ మంత్రి సత్య కుమార్ యాదవ్ నిర్వాహ కులను ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం ఆయన శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ శబరి వరప్రసాద్, సభ్యులు భవాని రవికుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా శబరి వరప్రసాద్, భవాని రవికుమార్ మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా పిలిచి అభినందించడం ఎంతో సంతోషాన్ని కలిగించడంతోపాటు ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు ఎల్లవేళల అందరి సహాయ సహకారాలతో ఇలాగే కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరామనవమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# ఏమిరా.. గంగరాజూ..!

మొదటి పేజీ తరువాయి

నిశ్చయించారు. అంతేకాదు.. శుభ్రంగా శుభలేఖలు కూడా ప్రచురించారు. ఫంక్షన్ హాల్.. భోజనాలు.. ఊళ్లో ఫ్లెక్సీలు.. అర్చకుడు.. ఫోటో, వీడియో గ్రాఫర్లు.. అందరూ రెడీ. ఇక రెండు రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉంది. ఇంతలో... " ఇద్దరు అమ్మాయిల ముద్దుల మొగుడు.. గంగరాజూ.. నీ గుండె జాగ్రత్త బ్రో.. " అంటూ శుభలేఖలతో సహా ఓ ఫన్నీ మెసేజ్ సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఈ విషయం ఆ నోటా ఈ నోటా పడి.. ఐసీడీఎస్, ఎన్జీవోల చెవి వినపడింది. అక్కడే.. ద్యామిడ్... కథ అడ్డం తిరిగింది. సీన్ కట్ చేస్తే.. పెళ్ళికొడుకుతో సహా తల్లిదండ్రులు, ఇరుపక్షాల బంధువు లపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. అసలే బాల్యవివాహం.. ఆపై ఒకే ముహూర్తంలో ఇద్దరు బాలికల మెడలో తాళికట్టే వింత ఆలోచన.. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి.

**ఏమిరా.. గంగరాజా... నీ టైం బ్యాడ్ రాజా...**

శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, గుమ్మయ్య గారి పల్లి కి చెందిన ఎన్. గంగరాజు(25)కు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ జిల్లా బాగేపల్లిలో నివాసం ఉంటున్న శ్రీ లక్ష్మీ, ఐశ్వర్య అనే ఇద్దరు మైనర్ బాలికలతో వివాహం జరిగేలా ఇరుపక్షాల తల్లిదండ్రులు, పెద్దలు నిశ్చయించారు. ఈనెల 10న ఉదయం ఎనిమిదిన్నర గంటలకు గుమ్మయ్య గారి పల్లి క్రాస్ లోని రంగ మహల్ వేదికగా వీరి పెళ్లి జరగాల్సి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఇద్దరు మైనర్ బాలికలను పెళ్లి చేసుకుంటున్న వరుడు గంగరాజు పై ఫన్నీ కామెంట్స్ వైరల్ కావడంతో విషయం కాస్తా జిల్లా ఎస్పీ రత్నతో పాటు ఐసీడీఎస్ సూపర్వైజర్ కొండసాని రజిత, చిల్డ్రన్ ఫర్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి కొండప్ప దృష్టికి వెళ్ళింది. దీంతో సూపర్వైజర్ రజిత, కొండప్ప గోరంట్లకు వెళ్లి వధూవరులతో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి చర్చించారు. పదవ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డులను పరిశీలించగా ఒక బాలికకు 16 సంవత్సరాలు, మరో బాలికకు 14 సంవత్సరాలు మాత్రమే వేసుకున్నట్లు తేలింది. దీంతో ఇది బాల్య వివాహమని, వీరికి పెళ్లి



చేయడం చట్టరీత్యా నేరమని ఇరు పక్షాలకు తెలియజేశారు. అయితే.. వధువరులతోపాటు వారి తల్లిదం డ్రులు సైతం వీరి మాటలను పెడచెవిన పెట్టారు. తాము వివా హానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నా మని, ఇప్పుడు పెళ్లి ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సం దర్భంగా సూపర్వైజర్ రజిత, ఎన్జీవో ప్రతినిధి కొండప్పతో ఇరు పక్షాలు తీవ్ర వాగ్వాదానికి దిగాయి. ఒక దశలో వారిద్దరిపై వధూవరుల తల్లిదండ్రులు, బంధువులు దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో ఇక చేసేది ఏమీ లేక సూపర్వైజర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గోరంట్ల పోలీస్ స్టేషన్ కు చేరుకుని సంఘటన వివరాలను సీఐ బోయ శేఖర్ కు వివరించారు. అప్పటికే బాల్య వివాహ శుభలేఖ జిల్లా ఎస్పీ రత్న దృష్టికి వెళ్లడంతో, పూర్వాపరాలు విచారించి బాల్యవివాహాన్ని ఆపేయాలని గోరంట్ల సిఐని ఎస్పీ ఆదేశించారు. దీంతో సీఐ శేఖర్ ఈ సంఘటనను సీరియస్ గా తీసుకున్నారు. వెంటనే వధూవరులతో పాటు వారి తల్లిదండ్రులు, పెళ్లి పెద్దలను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినవారు వివాహాన్ని రద్దు చేసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దీంతో సూపర్వైజర్ రజిత, వీఆర్వో, ఎన్జీవో ప్రతినిధి కొండప్ప కొండప్ప ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వధూవరులు, వారి తల్లిదండ్రులు, బంధువులపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఒకే ముహూర్తంలో ఇద్దరు మైనర్ బాలికలకు నిశ్చయించిన వివాహాన్ని ధైర్యంగా అడ్డుకొని, వరుడికి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, చిల్డ్రన్ ఫర్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి కొండప్పతో పాటు సకాలంలో స్పందించి కేసు నమోదు చేసిన సీఐ బోయ శేఖర్ పనితీరును ఎస్పీ అభినందించారు.

# విజృంభిస్తున్న సైబర్ నేరగాళ్లు..

మొదటి పేజీ తరువాయి

తెలియడం తో ఖంగు తినడం పాపం ఆమె వంతయింది. మోసపోయిన అ సిస్టర్ పోలీస్ కంప్లైంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఆ కంప్లైంట్ లో కూడా పేర్కొన్నట్లు తెలిసింది. అయితే పోలీస్ శాఖ అధికారులు మాత్రం ఈ విధంగా హెచ్చరిస్తున్నారు... నేను కమిషనర్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నాను అని మన డ్యూటీ చార్ట్ కూడా వారు తెలిసినట్లు మభ్యపెడతారనీ, అలాగే జిల్లా కలెక్టర్ పేరు జిల్లా డీఎండీహెచ్ఓ పేరు, మెడికల్ ఆఫీసర్ పేరు,ఆఫీసులో సిబ్బంది పేరు, తన సెంటర్లో పనిచేసే మహిళ ఆరోగ్య కార్యకర్త పేరు కూడా వారు ఫోన్ లో చెప్పేసరికి సిస్టర్ చాలా భయపడి పోయి డబ్బులు వేసినట్లు తెలిపారు. తనను వ్యక్తిగతంగా కూడా చాలా దుర్భాషలాడి ఇంగ్లీషును సరళంగా మాట్లాడడం వల్ల సిస్టర్ మోసపోయారు. జిల్లాలో ఉన్న, రాష్ట్రంలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖకు చెందిన మహిళ ఆరోగ్య కార్యకర్తలు గాని, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గాని, ఆశా కార్యకర్తలు, సిబ్బందిని వారు టార్గెట్ గా ఎంచుకోవడం జరుగుతు న్నది. కావున మనమే అప్రమత్తంగా ఉండి ఏవి నిజమైన కాల్స్ ఏవి ఫేక్ కాల్స్ అని మనమే నిర్ధారించుకోవాల్సి ఉంటుందనీ, ఇలాంటి ఫో న్లు వచ్చినప్పుడు వారు పదే పదే మీకు ఫోన్ చేస్తారు కనుక మీరు ఆ నంబర్ను వెంటనే బ్లాక్ చేయడం ఉత్తమమైన పని. తదుపరి వెంటనే 1930 అనే నెంబర్కు ఫోన్ చేసి దగ్గర్లో పోలీస్ స్టేషన్ కి వెళ్లి వెంటనే కంప్లైంట్ ఇవ్వడం వల్ల మన సమస్యకు కొంతవరకు పరిష్కారం దొరకవచ్చు. ఇది మన డిపార్ట్మెంట్లో ఉన్న వారికి అవగాహన కోసం మాత్రమే పెట్టడం జరిగింది, ఇంకా ఎవరూ మన డిపార్ట్మెంట్లో ఇటు వంటి వాటి వల్ల మోసపోకూడదని పోలీసులు తెలియజేస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

### - ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మెన్ పూల నాగరాజు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మెన్ పూల నాగరాజు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో, బస్టాండ్ ను ఆయన డిపో మేనేజర్ శ్రీనివాస్ రావుతో కలిసి బుధవారం పరిశీలించారు. మొదటి సారిగా కడప జోనల్ చైర్మెన్ హోదాలో డిపో మరియు బస్టాండ్ పరిశీలనకు వచ్చిన ఆయనకు ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఆర్టీసీ డిపోల పరిధిలో ఆర్టీసీ బస్టాండ్లు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని తెలిపారు. అయితే రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ అందుకు విరుద్ధంగా అధ్వాన్నంగా ఉందన్నారు. ఇందుకు కారణం ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సుల రాకపోకలు లేని కారణంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయూఏ డిపో కమిటీ తరపున పలు పట్టణాలకు నడుపుతూ, రద్దు చేసిన సర్వీసులు పునరుద్ధరిం చాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం కొత్త పల్లెవెలుగు, రాయదుర్గం నుండి అనంతపురం వెళ్లేందుకు కొత్త ఎక్స్ ప్రెస్ బస్సులు తెప్పించాలని, రాయదుర్గం డిపో నుండి నడుస్తున్న సర్వీసులను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ ఎంఎండీ షఫీ, కార్గో డీఎంఈ నాగరాజు, ఎన్ఎంయూ డిపో అధ్యక్షుడు టీఎస్ కె జిలాన్ , సెక్రెటరీ హెచ్.టీ. స్వామి, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ప్రత్యేక పూజలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జనసేన వీర మహిళలు అనసూయ, విజయలక్ష్మి, శంకరమ్మ, అలాగే కాపు వైస్ ప్రెసిడెంట్ మేకల నాగరాజు కలిసి బుధవారం వజ్రాల సుంకులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు జరిపించడం జరిగింది. పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరారు. రంగనాయకులు, అడ్వకేట్ ఈరన్న మల్లికార్జున, పరంధామ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులపై మాజీ సీఎం చేసిన వ్యాఖ్యలు దారుణమైనవి

### -విలేకరుల సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విలేకర్ల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పోలీసులపై చేసిన వాక్యాలు అత్యంత దారుణమైనవని, నిజంగా ఈ రకమైన భాషా ను మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడటం అంటే ఆయన సంస్కరణ ఏమిటి అని అర్థమవుతుందన్నారు. ప్రశాంతంగా ఉన్నటువంటి ఈ జిల్లాలో మళ్లీ కులాల మధ్య, వర్గాల మధ్య, లేకుంటే ఫ్యాక్షన్ చిచ్చుపెట్టే రకంగా ఈవేళ వైఎస్ఆర్సిపి ప్రయత్నం చేస్తుందని ఇది ప్రజలు గుర్తు పెట్టుకోవాలని, ఒక గ్రామంలో జరిగిన సంఘటనను ఇదేదో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ విస్తృతంగా ఒక అపోహలు భయభ్రాంతులను సృష్టించడం బాధాకరమని, ఈవేళ రాష్ట్రంలో ఎక్కడైనా పోలీసులు స్వేచ్ఛ వాతావరణంలో పని చేసే అవకాశం కల్పించిన ప్రభుత్వమే ఏదైనా ఉందంటే అది చంద్రబాబు ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, సీనియర్ నాయకులు రాధాకృష్ణ, మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, రాము, సునీల్, రాధాకృష్ణ, నరిగన్న, శశిభూషణ్ నాయుడు, వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూదివర్తి గ్రామంలో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదివర్తి గ్రామానికి చెందిన ఆంజనేయులు (72) అనే వ్యక్తి మొలలు వ్యాధితో బాధపడుతూ ఎక్కడ చూపించిన నయం కాకపోవడంతో మద్యానికి బానిసై మంగళవారం రాత్రి ఉరి చివరన ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని కొడుకు హనుమంతు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## ఆస్తి తగాదాలో ఘర్షణ.. ఇద్దరికి గాయాలు

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అస్థి తగాదా లో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో శంకరయ్య, గజేంద్ర ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని అనగానదొడ్డి గ్రామానికి చెందిన గజేంద్ర తమ సమీప బంధువు మిడుతూరుకు చెందిన శంకరయ్య ఇద్దరి మధ్య అస్థి విషయంపై చిన్న పాటి ఘర్షణ జరిగింది అది మరింత పెద్దగా అయి ఇద్దరూ రాళ్లతో దాడి చేసుకునేంత దాకా దారి తీసింది. దీంతో ఇద్దరి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత కొనకొండ్ల కోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న రెండవ సంగ్రహణాత్మక మదింపు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదిరప్పకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం చాబాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రెండవ సంగ్రహణాత్మక మదింపు పరీక్ష తెలుగులో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ నుంచి పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరిగా ధర్మపురి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అక్కడ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశత మెనూ కు అదనంగా పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న అక్షయ పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థిని తల్లిదండ్రులు బడి పిల్లలందరికీ రుచికరమైన పాయసం వడ్డించారు. పాఠశాల హెచ్ఎం కావలి శేఖర్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాంచు ఫెర్రర్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని గెనిగెర గ్రామం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ విచ్చేసి ఫాదర్ ఫెర్రర్ కి నివాళులర్పించారు. మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంట గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఫాదర్ ఫెర్రర్ కు నివాళులు అర్పించారు. వైసిపి మండల కార్యదర్శి హనుమంతు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఫాదర్ ఫెర్రర్ 105 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాథ పిల్లల చవుల సహాయార్థం కోసం తమ వంతు చందాగా రెండువేల రూపాయలను సంస్థ వారికి అందజేశారు.

## బెలుగుప్పలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

### నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, బిపిహెచ్ ను, సిసిరోడ్డును జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐ.ఏ.ఎస్ తో కలిసి బెలుగుప్పలోని గుండ్లపల్లి రోడ్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు 1.75 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడే 50 లక్షల రూపాయలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (బిపిహెచ్) ను మంత్రి ప్రారంభించడం జరిగింది. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

**ఎస్సి కాలనీలో సిసిరోడ్డును ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో 16.71 లక్షల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సిసి రోడ్డును మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీ మహిళలు పూలు చెల్లుతూ మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దనున్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆవులన్న గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు, నాయకులు థాంక్యూ మినిస్టర్ సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అంతకుముందు మండల కేంద్రానికి చేరుకున్న మంత్రికి భారీ గజమాలతో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, ఆర్ అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిఎంహెచ్ఓ డా ఈబి దేవి, ఆర్ అండ్ బి డిఈ బాల కాటమయ్య, మెడికల్ అధికారులు డా కార్తీక్ కుమార్ రెడ్డి, డా ప్రియాంక, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకుల తోడ్పాటుకు ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రత్యేక చొరవ

### సామాజిక భవనానికి రూ.50లక్షల నిధులు మంజూరు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వాల్మీకులకు నిరంతరం తోడ్పాటు అందిస్తూ, వారి అభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ నాయుడు, సుంకర రత్నమ్మ, బ్రహ్మయ్య, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, లాయర్ శ్రీనివాసులు, మురళి అన్నారు. వాల్మీకి సామాజిక భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ అరకోటి నిధులు మంజూరు చేయడంపై బుధవారం వాల్మీకులు పట్టణములో సంబరాలు చేసుకున్నారు. స్థానిక చెరువు కట్ట సుంకులమ్మ దేవాలయం నుంచి కవిత హొటల్ కూడలి వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ దివంగత ముఖ్యమంత్రి భారీ కటౌట్ వద్ద మహర్షి వాల్మీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చట్టసభల్లో వాల్మీకులకు ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంట్, శాసనసభ స్థానాల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించి, మంత్రులుగా అవకాశం ఇచ్చారని కొనియాడారు. అనంత జిల్లాలో ఒక పార్లమెంట్, రెండు శాసనసభ నియోజకవర్గాల్లో వాల్మీకులు ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనమెంతో రుణపడి ఉన్నట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు వాల్మీకి బోయల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపిటిసి సుంకన్న, విడపనకల్ సర్పంచ్ చంద్రశేఖర్, జడ్పిటిసి హనుమంతు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న, తలారి శ్రీరాములు, దేవేంద్ర, ఇంద్రావతి సుధాకర్, ఓబుల్ రెడ్డి, సెంట్రల్ ఉన్నత పాఠశాల చైర్మన్ తలారి మల్లికార్జున, ఆమిద్యాల సూరి, రాజగోపాల్, బసన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి రూ.25లక్షల నిధులు మంజూరు

### తెదేపా ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పార్టీ ఎస్సి విభాగం నాయకులు వరప్రసాద్, వార్డు సభ్యులు రామాంజనేయులు, సరస్వతమ్మ, కౌకుంట్ల రవి తెలిపారు. బుధవారం ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50లక్షల నిధులు చేసినందుకు ఎస్సీ పార్టీ విభాగం నాయకులు గడియార స్తంభం వద్ద సంబరాలు చేసుకున్నారు. అక్కడ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి సామాజిక భవన నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ప్రభుత్వం నుంచి రూ. 25లక్షల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని కొనియాడారు. కూటమి ప్రభుత్వానికి దళితులు రుణపడి ఉంటామని, ఎస్సీ విభాగం తరపున మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ విభాగం నాయకులు ముష్టూర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, సుధాకర్, పెద్దన్న, మధుబాబు, మోపిడి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



**భవన నిర్మాణ కార్మికుల హర్షం :** భవన నిర్మాణ కార్మికుల సామాజిక భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 25 లక్షల నిధులు మంజూరు అయినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ప్యారం కేశవానంద తో కలిసి భవన నిర్మాణ కార్మికులు స్థానిక కవిత హొటల్ కూడలిలో ఎన్టీఆర్ భారీ చిత్రపటానికి నివాళులర్పించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఆర్థిక మంత్రి కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యకర భవిష్యత్తు కోసం హోమియోపతి...

## - దుష్ప్రభావం లేని నమ్మకమైన వైద్యం.. - తరుణ దీర్ఘకాలిక వ్యాధులకు దీటైన మందులు...

## - నేడు హోమియో పితామహులు డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలు..



**అనంతపురం, మేజర్ న్యూస్:** ఔషధాల వల్ల రోగికి స్వస్థత చేకూరాలే కానీ.. ఆ మందుల వల్ల దుష్ప్రభావాలతో మనిషి మరెన్నో కొత్త రోగాలకు వేదిక కాకూడదని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మేధావి, రసాయన శాస్త్రవేత్త, సర్వమానవాళి ఆరోగ్య ప్రదాత, హెరీమియో వైద్య పితామహుడు డా. క్రిష్టియన్ ఫ్రె డ్రిక్ శామ్యూల్ హనెమాన్. జర్మని దేశంలోని సక్సోని పల్లెల్లో 1755 ఏప్రిల్ 10న జన్మించిన ఆయన మానవాళి మనుగడకు అహర్నిశలు కృషి చేసి, మానవ సేవే మాధవ సేవగా భావించి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హెరీమియో వైద్య విధానాన్ని కనుగొన్న గొప్ప వైద్యుడు. సహజంగా డా. హనెమాన్ గొప్ప అల్లోపతి వైద్యుడు. అయితే.. ఆనాటి అల్లోపతి వైద్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి, అనేక పరిశోధనలు తన మీద, తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరుల పై చేసి గొప్ప హెరీమియో వైద్య విధానాన్ని కొనుగొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రపంచ హెరీమియో దినోత్సవంగా ఏప్రిల్ 10వ తేదీన జరుపుకుంటామని ప్రముఖ హెరీమియో వైద్య నిపుణులు డాక్టర్ పోగుల కుమారయ్య పేర్కొన్నారు. నేడు సప్తగిరి బల్ల ఫంక్షన్ హాల్లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### హోమియోపతి నమ్మకమైన వైద్యం..

**రామ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పోగుల కుమారయ్య..**



డాక్టర్ పోగుల కుమారయ్య

హోమియోపతి వైద్య విధానంలో తరచూ అభిప్రాయాలు మారడం జరగ దు. సిద్ధాంతాలు స్థిరంగా ఉంటాయి. శాస్త్రీయమైన, ఆధార పూర్వకమైన ప్రయోగాత్మక ఔషధం. హోమియో వైద్యము శరీరమంతటా చైతన్యవంతం చేసి, వ్యాధినిరోధక శక్తిని పెంచుతుం ది. ఈ మందులు వాడటం వల్ల శరీరంలో ఏ విధమైన దుష్ప్రభావాలు ఉండవు. ప్రజలు వారి జీవన విధానం లో హోమియోపతి మందులను కుటుంబ ఔషధంగా ఉపయోగించు కోవాలని డాక్టర్ కుమారయ్య అన్నారు.

### తరుణ దీర్ఘకాలిక వ్యాధులను 100 శాతం నయం చేసే ఔషధాలు..

**- ప్రభుత్వ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు..**

తరుణ దీర్ఘకాలిక వ్యాధులను 100 నయం చేసే ఔషధ గుణం కలిగిన వైద్యం హోమియో. ఈ మందులు వాడడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంచుకొని జబ్బులు రాకుండా చేసుకునే అవకాశం ఉంది. అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రులలో మందులు అందు బాటులో ఉన్నాయి. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.. హోమియో వైద్యంతో ఆరోగ్యవంతులుగా ఉండాలని డాక్టర్ తిరుపతి నాయుడు కోరారు.



డాక్టర్ తిరుపతి నాయుడు

### శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే హోమియో వైద్య విధానం..

**హోమియోపతి మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. నాగేంద్రబాబు**



డాక్టర్ నాగేంద్ర

వేసవి కాలంలో, వేసవితాపానికి హోమియోలో చక్కటి మందులు ఉన్నాయి. శరీర రక్షణ వ్యవస్థ బలోపేతం చేయటమే హోమియో వైద్య విధానం. ఈ వ్యవస్థ ప్రతి వ్యక్తికి మారుతూ ఉంటుంది. ఆ తేడాను గుర్తించి హోమియోలో లక్షణాలను ఆధారంగా చేసుకుని మందు ఎంపిక చేయటం జరుగు తుంది. ఎండ దెబ్బకు వడదెబ్బకు రెండింటికీ ఒకే రకమైన ఈ క్రింది మందులు ఉపయోగపడవచ్చు. అయితే వ్యక్తుల లక్షణాలను బట్టి ఎంపిక చేయవలసి ఉంటుంది. బెల్ డోనా.. గ్లోనైన్, నేత్రమూర్, అకోనైట్, జెల్సీమయం జెల్సీమియం, నేట్రం కార్బ్, క్యాంపర్,లేకసిస్ లాంటి మందులు వేసకాల వేసవి కాలంలో ఉపయోగపడతాయని ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ నాగేంద్ర అన్నారు.

### హోమియోపతిలో స్త్రీల వ్యాధులకు చక్కటి వైద్యం..

**అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. ప్రేమ జ్యోతి ఫేసర్..**

.హోమియోపతిలో స్త్రీల వ్యాధులకు చక్కటి వైద్యం ఉంది. హార్మోన్ల సమస్యలు 13, 14 సంవత్సరాల మధ్యలో ఉండే బాలికల్లో ఎక్కువగా వస్తు ఉంటాయి అందుకు ప్రధాన కారణాలు ఒత్తిడి, ఆహార లోపాలు. థైరాయిడ్ హార్మోన్ లో వ్యత్యాసాలు. ఎండోక్రయి గ్రందుల్లో కలిగే మార్పులు.. గర్భవతులకు, పాలిచ్చేతలలకు, మెనోపాసు లో కలిగే మూడు స్వింగ్స్ కు, త్వరగా అలసిపోవడం లాంటి వ్యాధులకు చక్కటి వైద్యం హోమియో వైద్యం. స్త్రీల వ్యాధులకు సంబంధించిన కొన్ని మందులు... నేట్రం మూర్, సల్ఫర్, కాల్కేరియా కార్బ్ , సేపియా, బోరాక్స్, పల్సేటిల్లా, లేకసిస్, కోలో సింత్, రిసీనెస్ కమ్యూనికస్,మెగ్నీషియం పాస్ లాంటి మందులు స్త్రీలకు ఉపయోగపడతాయని ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ ప్రేమ జ్యోతి ఫేసర్ అన్నారు.



డాక్టర్ ప్రేమ జ్యోతి ఫేసర్

### హోమియో అద్భుతమైన వైద్యం..

**రామ రాష్ట్ర మహిళా విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శాంతి ప్రియ..**

హోమియో వైద్యం దీర్ఘకాలిక వ్యాధులకు మాత్రమే నయం చేస్తుంది. నిదానంగా పనిచేస్తాయి అనేది ఒక అపోహ.. మానవుని యొక్క అన్ని దశలలోనూ తరుణ దీర్ఘకాలిక వ్యాధులకు.. ఇతర వైద్య విధానములో నయం కానీ వ్యాధులకు అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో మందులను మొక్కలు జంతువులు, ఖనిజాలు నుంచి సేకరించిన సహజమైన పదార్థాలతో తయారుచేస్తారు. మొక్కల్లో సహజంగా ఉండే ఆల్కలాయిడ్స్ వల్ల సత్ఫలితాలే తప్ప ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఇది నిర్ధారణ అయింది.



డాక్టర్ శాంతి ప్రియ

# బిజెపిలోకి ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ పి. నాగేంద్రబాబు

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**

**- భాజపా సిద్ధాంతాల సాధనకు కృషి చేస్తా.. డాక్టర్ నాగేంద్రబాబు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కు చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ పోగుల నాగేంద్రబాబు భారతీయ జనతా పార్టీలోకి చేరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్రియాశీలక సభ్యుల సమావేశంలో ఆయన కొనకొండ్ల రాజేష్, ప్రముఖ నాయకుల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన నాగేంద్రబాబుకు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడు తూ.. తాను చిన్నప్పటినుంచి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యా నని.. పేదరికం లేని భారతదేశ దిశగా అడుగులు వేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి.. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్రబాబును బిజెపి సీనియర్ నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, లలిత్ కుమార్, అనంతపురం జిల్లా ఇన్చార్జి లక్ష్మీనారాయణ రెడ్డి, కడప జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సూర్య ప్రకాష్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు లక్ష్మీదేవమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.




# నిరుపేదలే టార్గెట్‌గా... మెహరాజ్ మోసాలు!

మొదటి పేజీ తరువాయి



నెంబర్ 9-1లో ప్లాట్ నెంబర్ 214 లో 3సెంట్ల స్థలం ఉందని ఏదో చూపించి బాబా ఖాన్ అనే వ్యక్తిని వెల్డింగ్ షాప్‌లో కూలి పని చేసుకునే వ్యక్తి ని మోసం చేశాడు. అది కూడా సెంటు 4. 41 లక్షలు చొప్పున మూడు సెంట్లకు గాను రూ, 13.23 లక్షలు తీసుకొని తీరా ఇప్పుడు ప్లేట్ ఫిరాయించా డని తెలిసింది. తీరా ఆ స్థలంలోకి బాధితుడు వెళ్ళగా అప్పటికే ఆ స్థలంలో కంచె వేసి ఇతరులు తమదే అని చెప్పడంతో ఏమి పాలు పోక ప్రస్తుతం ఆ బాధితుడు కన్నీరు మున్నీరుగా న్యాయం కోసం విలపిస్తున్నాడు. ఇలా ఆ మెహరాజ్ మోసాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. పలువురు బాధితులు సైతం ధైర్యం చేసి ఎస్పీ దృష్టికి జరిగిన మోసాలను తీసుకెళ్లాలనే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. అక్రమ సొమ్ముతో విలాస జీవితం నిరుపేదలను టార్గెట్ చేస్తూ వారి నుండి సంపాదించిన రూ. కోట్లాది రూపాయలతో మెహరాజ్ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టారని తెలిసింది. అందులో ఒకటే గుత్తి రోడ్డు ఎన్టీఆర్ మార్గ్ పెట్రోల్ బంక్ సమీపాన పై అపార్ట్మెంట్ అని సమాచారం. అంతేకాదు సుమీ ఈ మోసగాడు ఏర్పాటు చేసుకున్న అపార్ట్మెంట్లలో కూడా చాలా తిరకాసులు ఉన్నాయని తెలిసింది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు సైతం ఎగ్గొడుతూ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్ నిర్మాణలు చేపట్టారని సమాచారం. ఇలా ఈ అవినీతి మెహరాజ్ నిరుపేదలకు, ప్రభుత్వానికి చేసిన ఎన్నో మోసాలు ఇలా ఒక్కొక్కటి వెలుగు లోకి వస్తున్నాయి. వాటన్నిటిని కూడా వెలుగులోకి "మేజర్ న్యూస్" తెచ్చే ప్రయత్నం చేస్తుంది.

## ఐయన్‌టియస్‌ఓలో చైతన్య విద్యార్థుల ప్రతిభ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆదిమూర్తినగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ తొమ్మిదవ శాఖ విద్యార్థులు ఐ యన్ టి యస్ ఓ పరీక్షలలో తమ సత్తా చాటారు. శ్రీ చైతన్య ఏ.జి యం సుబ్బారెడ్డి పాల్గొని ఐ.యన్.టి. యస్.ఓ పరీక్షలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి పోటీ పరీక్షలలో పథకాలను భవిషత్తులో అనేకం గెలవాలని తెలియచేసారు. ఐ.యన్.టి.యస్.ఓ పరీక్షలలో ప్రథమ బహుమతి నంజుండ సాయి రోహిత్ 5వ తరగతి మరియు మనీషా 9వ తరగతి విద్యార్థులకు రెండు లెనోవా ట్యాబు లను అందచేశారు. అలాగే రెండవ బహుమతి ఒకరికి మూడవ బహుమతి ఇద్దరికి నాల్గవ బహుమతి ఇద్దరికి ఐదవ బహుమతి ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు 24 స్పెషల్ బహుమతులు 8 ఆదిమూర్తి నగర్ చైతన్య విద్యార్థులకు లభించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, ప్రైమరీ జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ పూజ, డీన్ గంగాధర, ప్రైమరీ, ప్రీ-ప్రైమరీ ఇంచార్జిలు దీప బతులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫెర్రర్ జయంతి సందర్భంగా అన్నదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాసు పత్రిలో,వివిధ వృద్ధాశ్రమాలలో నారాయణ సేవ కార్యక్రమం(అన్నదానం) నిర్వహించి అన్నప్రసాదం పంచి పెట్టారు.ఈ సందర్భంగా అద్యక్షుడు డా.విజయసాయి కుమార్ మాట్లాడుతూ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు అమోఘమని ముఖ్యంగా విద్య, వైద్య రంగం లో జిల్లా వ్యాప్తంగా ఎంతో చక్కని సేవలు అందించారని వారి సేవలను అనంతపురము ప్రజలు గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సంస్థ సభ్యులు రాఘవ,నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ నాయకుల డిమాండ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పోలీసుల వ్యవస్థ పట్ల చేసిన వ్యాఖ్యల నేపథ్యం లో ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని ఉమ్మడి అనంతపురం జిల్లా అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే త్రిలోకనాథ్ మాట్లాడుతూ జగన్ పోలీసులపై చేసిన వ్యాఖ్యలు మీద బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై తాము న్యాయ పరంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు. తాము ఎంతో కష్టపడి, ఎన్నో పరీక్షలు ఎదుర్కొంటేనే మాకు యూనిఫామ్ వచ్చింది అని గుర్తుచేశారు. అలాంటి ఖాకీ దుస్తులు ఊడదీస్తానంటూ జగన్ పదేపదే మాట్లాడుతున్నారు ఇది సరైన అంశం కాదని ఆయన మండిపడ్డారు. ఇదే ఉమ్మడి జిల్లాలో ఫ్యాక్షన్, నక్సలిజాన్ని రూపుమాపేందుకు పోలీసు వ్యవస్థ ఎంతో సమర్థవంతంగా పని చేసింది అని తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలు కూడా అర్పించారు అని గుర్తు చేశారు. నిన్న మీ పర్యటన కూడా 2రోజులపాటు ఎంతో శ్రమిస్తేనే విజయవంతమైంది అని తెలియజేశారు. కానీ మీర పోలీసు వ్యవస్థను కించపరుస్తున్నారు ఇది పూర్తిగా అర్థరహితమని తెలిపారు. కచ్చితంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ఇద్దరికి గాయాలు



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వడ గుంటనహళ్లి గ్రామం క్రాస్ సమీపాన జాతీయ హరహదారిలో బుధవారం రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఏ ఎస్ ఐ. శ్రీరాములు తెలిపారు పోలీసులు స్థానికులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని వద్ర పాలెం గ్రామానికి చెందిన సి.జి ఆంజనేయు లు (42) అక్కడికక్కడే మృతిచెందగా డొక్కల పల్లి గ్రామానికి చెందిన రాకేష్, రంగనాథులకు తీవ్ర రక్త గాయాలైనట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.. దొ క్కలపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ బైక్ ను నడుపుతుండగా రాకేష్ వెనుక సీట్లో కూర్చొని వెళు తున్న గా ప్రమాదం జరిగింది. మృతుడు ఆంజనేయులు బెంగళూరు నుంచి తమ గ్రామానికి రేషన్ సరుకులు తీసుకోవడానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ఈ సమాచారం అందుకున్న అగళి ఎస్ఐ శ్రీరాములు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను రాకేష్, రంగనాథులను హుటాహుటిన సిరా ఆసుపత్రికి తరలించగా, మృతి చెందిన ఆంజ నేయులు మృతదేహాన్ని మడకశిర ప్రభుత్వాసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛ కదిరికి మంగళం..

# మూలన పడ్డ 'చెత్త' తరలింపు వాహనాలు

### - మున్సిపాల్టీలో పేరుకుపోతున్న చెత్త - పట్టించుకోని మున్సిపల్ అధికారులు





కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : ఇక మీ ఇళ్ల వద్దకే వచ్చి చెత్తను సేకరి స్తాం.. వీధుల్లో వేయకుండి..చెత్తను వేస్తే వారిపై జరిమానా విధిస్తాం..ఊకదంపుడు ఉపన్యాసాలు.. కదిరి మున్సిపాల్టీని స్వచ్ఛ కదిరిగా మార్చుతాం..అంటూ స్పీచ్‌లు ఇచ్చిన అధికారులు నేడు మున్సిపాల్టీని 'చెత్త'కుప్పల మున్సిపల్‌గా మారుస్తున్నారని పట్టణ వాసులు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కదిరి మున్సిపాల్టీకి నూతనంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో పదుల సంఖ్యలో వాహనాలు అందజేశారు. ఈ వాహనాలతో కొన్ని రోజుల పాటు ఇళ్ల వద్ద చెత్తను సేకరించారు. అయితే వాహనాల నిర్వహణ సక్రమంగా లేని వాహనాలు ఒక్కొక్కటిగా షెడ్‌కు చేరాయి. ఇలా ఒకటి కాదు..రెండు.. ఏకంగా 12 వాహనాలు మరమ్మత్తులకు నోచుకొన్నాయి. ప్రస్తుతం ఈ వాహనాలన్నీ వాటర్‌ట్యాంక్‌లో మూలన పడ్డాయి. వాహనాల మరమ్మత్తును నోచుకోవడం జరుగుతున్నా కూడా పాలకులు కానీ, అధికారులు కానీ పట్టించుకోలేదు. ప్రస్తుతం చెత్తను తరలించే వాహనాల కొరత ఏర్పడిందని, దీనితో పట్టణంలో ఇళ్ల వద్ద సేకరణ సంగతి దేవుడెరుగు.. వీధుల్లో పేరుకుపోతున్న చెత్తను సైతం తరలించడానికి కష్టంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. ఇదిలావుంటే ప్రస్తుతం చెత్తను తరలిసున్న వాహనాలు కూడా మధ్య మధ్యలో ఆగిపోతున్నాయి. ఇలాగే కొనసాగితే మరింతగా చెత్త నిల్వాలు పేరుకుపోతాయని పట్టణ వాసులు ఆరోపణగా ఉంది. అంతే కాకుండా ఎక్స్‌వేటర్ వాహనాలు రెండు ఉండగా.. అందులో ఒక వాహనం షెడ్‌కు చేరి నెలలు గడుస్తోందని మున్సిపల్ కార్మికులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేస్తే కనీస మరమ్మత్తులు చేయకపోవడంతో నేడు దుస్థితిగా నెలకొంది. మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ అధికారులు వాహన మరమ్మత్తులు చర్యలు పట్టించుకోలేదని, పన్నులు వసూళ్లలో వారు మైక్ పెట్టి ప్రచారం చేస్తారని, చెత్త తరలింపు వాహనాలు మరమ్మత్తులు చేయడానికి చర్యలుతీసుకోలేదని విమర్శలు వ్యక్తమవు తున్నాయి. చెత్త నిల్వాలు పేరుకుతున్నా కూడా మున్సిపల్ కౌన్సిలర్లు పట్టించుకోలేదని, మున్సిపల్ అధికారుల తెలిపినా వాహనాలు మరమ్మత్తుకు వచ్చాయి.. చెత్తను నినాదంగా అయినా తరలిస్తాం..అని కుంటి సాకులు చెబుతున్నారని ఓ కౌన్సిలర్ వాపోయాడు. షెడ్‌కు చేరిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనాలకు మరమ్మత్తులు చేసి, పట్టణాన్ని స్వచ్ఛ కదిరిగా ఉంచాలని పట్టణ వాసులు కోరుతున్నారు.మున్సిపల్ కమిషనర్ వాహనాలకు మరమ్మత్తులు చేయిస్తారా? లేదా? వారు కూడా మిన్నకుండి పోతారా? అన్నది వేచి చూడాలి.

## భూవివాదాలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఏక్కడ చూసినా ఆస్తి తగాదాలే ప్రధాన సమస్యగా ఉన్నాయని వాటి పరిష్కారానికి రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొత్తచెరువు, బుక్కపట్నం , పుట్టపర్తి మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పై నేరుగా ప్రజలు ఇచ్చిన అర్జీలు వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, భూ సమస్యలకు రాజీమార్గమే శాశ్వత పరిష్కారం అన్నారు. . రెవిన్యూ సమస్యలపై 67 ఉపాధి హామీపై 12 హౌసింగ్ సమస్యలపై 22 త్రాగునీటిపై 16, భూ తగాదాల సమస్యపై 9 , ఇతర సమస్యలపై 36 అర్జీలు ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు పుట్టపర్తి తహసీల్దార్లు నీలకంఠ రెడ్డి ,కళ్యాణ్, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ పట్టణ సిఐ సునీత ,మండలాల ఎంపీడీవోలు నాగేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు నటరాజ్ మెడికల్ ఆఫీసర్లు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు ఏపీ డి వ్యవసాయ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్ హౌసింగ్ డిఇ రమణారెడ్డి, డిఆర్డిఏ వెలుగు ఏపీఎం ,సీసీలు మిత్ర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అందుకోని అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించండి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో ఎటువంటి నివాళులు అర్పించడానికి వీలు లేనటువంటి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అందరి కుల సంఘాల సమక్షంలో అధికారికంగా పంచనామా నిర్వహించి తొలగించాలని తహసిల్దార్ కు స్థానిక సర్పంచ్ పార్వతి, జడ్పిటిసి నీలం భాస్కర్ లు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమమునకు అందరూ కుల సంఘాలు వారు సహకరించాలని కోరారు.



## కృత్రిమ కాలు కోసం ఎమ్మెల్యే సహాయం

అగళి మేజర్ న్యూస్ : అగళి మండలం హనుమనపల్లి గ్రామానికి చెందిన పుట్టరాజు కు కృత్రిమ కాలు వేయించుకోవడానికి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు 5000 రూపాయలను జడ్పీటీసీ ఉమేష్ ద్వారా అందించారు.



ప్రమాదంలో పుట్టరాజు కు కాలు దెబ్బతి నడంతో విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు అతనికి కృత్రిమ కాలు కోసం 5 వేలు రూపాయలు అందించారు. 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు పుట్టరాజు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

# జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**- మున్సిపాలిటీ పరిధిలో స్మశానవాటికని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపట్టాలి**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ధర్మవరం నియోజకవర్గం నందు చెరువుల అభివృద్ధి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమో నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుండి మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ప్రతి శాఖ కూడా సక్రమంగావ్యవహరించాలని సూచించారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమన్వయంతో పనిచేస్తే అన్ని కార్యక్రమాలూ విజయవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన రిజర్వాయర్ ప్రాజెక్టును సుమారు 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 85 చెరువులలో అభివృద్ధి చేయడానికి 96 పనులు ఆమోదించి ప్రభుత్వానికి 179.9 లక్షల రూపాయలు నిధులు అవసరమని నివేదికలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ ద్వారా 21 చెరువుల అభివృద్ధి చేయడానికి 795 లక్షల రూపాయలు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదికల



సమర్పించడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా, పీఏబీఆర్ ద్వారా కాలువల ద్వారా 14 చెరువులు నీరు అందజేయుచున్నామని తెలిపారు. నియోజకవర్గంలో తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం అర్బన్ నందు తీవ్ర నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, రక్షిత నీటి పథకాలు సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం మున్సిపాలిటీ నందు ఉన్న స్మశాన వాటికి అభివృద్ధి చేయడానికి హైదరాబాదులో ఉన్న మహాప్రస్థానం లాగా తీర్చిదిద్దడానికి అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

నియోజకవర్గంలో సుమారు 15830 ఇల్లు నిర్మాణాలు నిర్మించ డానికి ఆమోదం తెలిపి ఉన్నామని, నియోజకవర్గంలో అర్బన్ ప్రాంతాలలో 13 వేల ఇల్లు నిర్మాణాలు పనులు దశలవా రుగాజరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఈ కార్య క్రమంలో అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఎంపీపీ ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డీవో మహేష్, మైనర్ ఇరిగేషన్ అధికారి విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, హౌసింగ్ అధికారి శంకరయ్య, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్ నేషనల్ హైవేస్, హార్టికల్చర్ అధికారులు, ఆర్ అండ్ బి నేషనల్ హైవే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలకు పేటెంట్ హక్కు మీదే

**- హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** గత మూడు తరాల నుండి హత్య రాజకీయాలు, శవ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణను రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారు. చిన్నాన్న హత్య చేయించి దాని ద్వారా సానుభూతి పొంది అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ప్రభుత్వ శాఖలను చర పట్టి ప్రభుత్వ వ్యవస్థలను, ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించిన ఘనత మీది మీ పార్టీది రాష్ట్రంలో బీహార్ పాలన, రెడ్ బుక్ పాలన నడుస్తుందన్న జగన్మోహన్ రెడ్డి మాటలను తిప్పికొడుతూ, బీహార్ లో ఎన్డీఏ కూటమి నితీష్ కుమార్ నేతృత్వంలో అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు. మా నాయకుడు ముందుచూపు, పాలనా దక్షత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని, రాష్ట్ర ప్రజలు 161 సీట్లతో గెలిపించి ఆశీర్వదించారన్నారు. చంద్రబాబు నాయుడు మీలాగా నియంత పాలన చేయలేదన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కానీ ఫ్యాక్షనిజాన్ని పూర్తిగా రూపుమాపిన ప్రజాస్వామ్యవాది మా నాయకుడు చంద్రబాబు నాయుడు, నిన్నటి రోజున పాపి రెడ్డి పల్లి గ్రామంలో పత్రికా విలేకరుల సమావేశంలో పోలీసుల గుడ్డలు ఊడదీసి నడిరోడ్డుపై నిల్చో పెడతామన్నారు. గత ప్రభుత్వంలో మీరు దాదాపు 1000 మంది పోలీసులను మీ సొంత రక్షణ కోసం వాడుకుని ప్రజాధనం దుర్వినియోగం చేసినారు. గత ఐదు సంవత్సరాలు పోలీసుల్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినారు. ప్రజలు నిన్ను, నీ పార్టీని 11 సీట్లకు పరిమితం చేసి కనీసం ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా దక్కకుండా చేసి నిన్ను నీ పార్టీని గుడ్డలు ఊడదీసి రోడ్డుపై నిలబెట్టిన నీకు బుద్ధి రాలేదు. కనీసం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలని హితవు పలికారు.

## శక్తి మొబైల్ యాప్ మహిళలకు ఎంతో ఉపయోగం



ధర్మవరం మేజర్ న్యూస్: శక్తి మొబైల్ యాప్ ఆపదలో ఉన్న మహిళలకు ఎంతో ఉపయోగమని పోలీ సులుతెలిపారు. ధర్మవరం డీఎస్పీ హేమంత్కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో మూడు బృందాలు ఏర్పాటుచేసి శక్తిమె బైల్యాప్ను వివరిస్తూ ఆ యాప్ న్ను మహిళల సెల్ఫోన్లో డౌన్లోడ్ చేయిసు బిన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వాస్పత్రి తదితర ప్రాంతాలలోఈ యాప్ గురించి అవగాహన కల్పిస్తూ డౌన్లోడ్ చేయించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే యావొని సేఫ్ ట్రావెల్ను ఆన్ చేసుకుంటే వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకునే వరకు వారి ప్రయాణంపై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు శీనానాయక్, మురళి ,ఉపేంద్ర,మహిళా కానిస్టేబుళ్లి రేవతి, అనూరాధ, శశికళ పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థ ఎవరి ప్రలోభాలకు లోబడి పనిచేయదు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పోలీసు వ్యవస్థ ఎవరి ప్రలో బాలకు లోబడి పనిచేయదని, ప్రజాసంక్షేమం కోసం పనిచ స్తామని ఉమ్మడి అనంత పురంజిల్లా పోలీసు అసో షియేషన్ ప్రతినిదులు పేర్కొ



న్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీఓహోంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు... పాపిరెడ్డిపల్లి లో వైఎస జగన్ పర్యటన సందర్భంగా పోలీసులు భద్రత కల్పించలేదని ఆరోపించడం తగదన్నారు.తాము ప్రజల కోసం పనిచేయడానికి అహర్నిశలు కృషిచేసు న్నామన్నారు. తాము ఉద్యోగం సంపాదించడానికి ఎంతో కష్టపడి తెచ్చుకున్న ఉద్యోగాలను ఊడగొడతాం, బట్టలు ఊడదీస్తామని జగన్ పేర్కొనడం దురదృష్టకరమన్నారు.కాకి యూనిఫాం వేసుకోవడానికి తాము ఎంతో గర్విస్తామని, అలాంటి కాకి యూనిఫాంను ఊడదీస్తామని పదేపదే అనడం దురదృష్టకరమన్నారు. జగన్ పర్యటనలో ఎస్పీవి.రత్న ఆదేశాల మేరకు నిబద్ధతగా పనిచేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పనిచేసింది తామేనని, ప్రస్తుతం పనిచేసేది తామేనన్నారు. అప్పుడు మీకు మంచివాళ్లగా కనిపించిన మీకు ఇప్పుడు కనిపించలేదా అనివారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు త్రిలోక్నాథ్, సుధాకర్రెడ్డి హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసులు, సరోజ, అనంద్, లక్ష్మీనారాయణ, దాదాపీర్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

**ఏపీవో శంకర్**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని రామగిరి మండల ఉపాధి హామీ అధికారి శంకర్ ఉపాధి కూలీలకు సూచించారు. బుధవారం మండలం లోని ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే ఉపాధి పనులకు వెళ్లాలని సూచించారు గ్రామం లో ఉపాధి కూలీలు ఆర్థికంగా ఎదిగితే గ్రామాభివృద్ధి జరగడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని తెలిపారు. క్రమం తప్పకుండా ఉపాధి పనులకు వెళ్లాలని ఆయన తెలియజేశారు. అలాగే పండ్లతోటలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన ఆదేశించారు .అలాగే ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో నీటి తొట్టిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈ జయరాం రెడ్డి, టీ ఏలు రామాంజనేయులు, శ్రీనివాస్ నాయుడు, గోపాల్, శ్రీనివాసులు ,వెంకటప్ప మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొల్లు రవీంద్రబాబు జిల్లాకు రాక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రబాబు నేడు జిల్లాకు విచ్చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం రోజు మంత్రి అనంతపురం నందు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని, అనంతరం అనంతపురం నుండి రోడ్డు మార్గాన్ని బయలుదేరి మధ్యాహ్నం 2.25 నిమిషాలకు గోరంట్ల మండలంలోని పాలసముద్రము నందు ఏ పి ఏస్ బి సి ఎల్ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.25 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నాసిన్ కేంద్రం వద్ద ఉంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు పాలసముద్రం నుండి బెంగళూరుకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వెళ్తారని తెలిపారు.

## ఘనంగా ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలు



**రామగిరి మేజర్ న్యూస్ :** పేద ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిన ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను రామగిరి మండలంలోని పేరూరులో రామకృష్ణ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకు న్నారు. అలాగే ఇండియా ఫర్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన స్పందించి సాయం అందించు హుండీలను చిన్నారులు అందించారు. మామిళ్ళపల్లి ఆర్ టి టి ఏటీఎం పద్మావతి మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలు వెలకట్టలేనివని పేద ప్రజల హృదయాల్లో ఫాదర్ ఫెర్రర్ ఎప్పుడు బతికే ఉంటారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ పాఠశాల ప్రిన్సిపాల్ కిష్టప్ప, ఆర్డి ప్రమీల ,వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలలో బూతులవారీగా పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ కి శ్రీకారం చుట్టారు. టిడిపి నాయకులు గొర్తి మహేష్ చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజ నేయులు, టిడిపి మండల అధ్యక్షులు పోతుకుంట లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి చౌదరి, పోతుకుంట రవి, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు బూతులవారీగా సభ్యత్వాలు నమోదు చేసుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలకు ఇంటింటికి వెళ్లి కార్డులు పంపిణీ చేయడం జరిగిందని గొర్తి మహేష్ చౌదరి పేర్కొన్నారు.

## పైడేటిలో పగటిపూట వీధి దీపాల వెలుగులు



పరిగి మేజర్ న్యూస్:అసలే వేసవి ఓ వైపు ఎండలు కరెంట్‌ను వృధా చేస్తూ పగటి పూట కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఈ దృశ్యం పరిగి మండలంలోని పైడేటి గ్రామంలో కనిపించింది.పైడేటి గ్రామంలోని ప్రధాన రోడ్డు వెంబడి ఉన్న వీధి దీపాలతోపాటు పలు వీధుల్లో పగటి సమయంలో వీధి దీపాలు వెలుగుతూ కరెంట్ వృధా అవుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు.పగటిపూట వీధి దీపాలు వెలుగుతుండడం వల్ల ప్రజాధనం వృధా అవుతుందే తప్ప విద్యుత్ ఆదా కాదని ప్రజలు విమర్శిస్తున్నారు ఈ ఘటనపై సంబంధిత పంచాయతీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ లైన్‌లను సరిచేసి విద్యుత్ వృధాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైభవంగా తుమ్మల మారమ్మ జాతర

**– హాజరైన వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప**



గుడిబండ, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ప్రసిద్ధి చెందిన తుమ్మల మారమ్మ జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం అమ్మవార్లకు ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి స్థానిక నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు పాల్గొన్నారు. తొలుతగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వారిని ఆహ్వానించి, శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.. అనంతరం అమ్మవారికి వారు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై టి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జి బి శివకుమార్, స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి,హాలుకురు కాంతరాజు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ జయంతి



పామిడి, మేజర్ న్యూస్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు బుధవారం పామిడిలో ఘనంగా జరిగాయి. స్థానిక విశాల్ ఫెర్రర్ వికలాంగుల మండల సమాఖ్య భవనంలో దివ్యాంగులు కేక్ కట్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోనే కరువు జిల్లాల్లో రెండవస్థానంలో ఉన్న అనంతపురంను విద్యా, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాల్లో ముందుకు తీసుకువచ్చిన మహనీయుడు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు. అలాంటి నిస్వార్థ సేవ కుడు జిల్లాకు రావడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశవాచారి, కార్యదర్శి సర్వేష్, సహాయ కార్యదర్శి నాగభూషణం, సభ్యులు నరసింహులు, శివన్న, రాజేష్, కేశవరెడ్డి, లక్ష్మయ్య, మల్లి, లక్ష్మీ దేవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు శక్తి యాప్ గురించి వివరించిన శక్తి టీం బృందాలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా లో మహిళలకు ఆపద సమయంలో అభయ అస్త్రం గా పని చేసే శక్తి యాప్ యొక్క ఉపయోగాల గురించి బుధవారం జిల్లాలోని పలు పాఠశాలలో విద్యార్థినిలకు శక్తి టీం బృందాలు అవగాహన కల్పిం చారు. చదువుకున్న వయస్సులో ప్రతి ఒకరు జాగ్రత్తగా ఉండాల అని ఏదైనా అత్యవసరం అనుకుంటే శక్తి ఆప్ నీ ఉపయోగించాలని విద్యార్థులకు తెలియజేశారు.శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకోవాలని అన్నారు. శక్తి యాప్ లో ఉన్న %నూూ% బటన్, ఫోన్ నీ షేక్ చేయడం ద్వారా అత్యవసర సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొం దలగలరు అని విద్యార్థులకు వివరించారు. మహిళలు బాలికలకు ఆపద సమయంలో శక్తి యాప్ ఎంతో అండగా నిలుస్తుంది అన్నారు. తమతో పాటు తమ చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఈ శక్తి యాప్ గురించి తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం బృందాల, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం క్షయ వ్యాధి కలిగిన వారితో పాటు వారి సన్నిహితంగా ఉండే వారికి క్షయ పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భాను ప్రకాష్, డాక్టర్ కోమల్ రోహిత్ ఆధ్వర్యంలో నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. క్షయ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు మించి దగ్గు బరువు తగ్గడం రాతిరిలు జ్వరం రావడం మొదలగు లక్షణాలు కలిగిన వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వివరించారు. అలాంటి వారికి టీబీ స్కిన్, ఎక్రే పరీక్షలు పరీక్షలు చేసి నిర్ధారణ అయితే టీపీటీ మందులు ఇచ్చి చేయవాది వ్యాప్తి కాకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి విజయకుమారి, ఎంపీ హెచ్ మురళీధరన్, పిహెచ్ఎన్ఎల్ హెచ్ పి జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నరేంద్ర, డిసిటి సూపర్వైజర్ అబిదా భాష, ఏఎన్ఎం నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

**– ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద బుధవారం నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు. భూసమస్యలు, ఇంటి పట్టా, విద్యుత్తు సమస్యలు,వివిధ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ప్రజలు అధికారులకు సమర్పించారు. అనంతరం సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా




పరిష్కరించాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, అన్ని మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా?

**– అధికారుల తీరుపై తప్పు పట్టిన ఎంపీపీ**

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యా లయం సమావేశ హాల్ లో బుధవారం మండల ఎంపిపి ఈటె రాము అధ్య క్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ మూడు నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారు లు లేకపోతే గ్రామా లలో నెలకొన్న సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ప్రతి శాఖకు సంబం ధించిన మండల స్థాయి అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ అంజినప్ప ను కోరారు. మండలం లో నాడు– నేడు పథకం కింద జరుగు తున్న పనులపై ఎం ఈ ఓ గోపాల్ నాయక్ తో ఆరా తీయడం జరిగింది. మండల కేంద్రంలో పారిశుధ్యం లోపించిందని, రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ ఉండ టంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడు తున్నారని అధికారు లు పారిశు ధ్యంపై తగిన చర్యలు తీసుకొని మురు గునీరు రోడ్లపై ప్రవ హించకుండా చర్యలు తీసుకోవాలని కో ఆప్షన్ సభ్యులు సుభాన్ ఈఓఆర్డిని కోరారు. అలాగే ప్రతి శాఖకు సంబంధించిన అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని



ఎంపిపి అధికారులకు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి, పంచాయితీ అధికారులు సమ న్వయంతో మండ లాభివృద్ధికి కృషి చేయాలని సూచిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాము, ఎంపిడిఓ అంజినప్ప, వ్యవ సాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఎంఈఓ గోపాల్ నాయక్ వైద్య సిబ్బంది మహేశ్వర్ రెడ్డి వైస్ ఎంపిపి సంపూర్ణ, ఈఓఆర్డీ మాధవరెడ్డి, ఎంపి టిసిలు సరస్వతి, కృష్ణమ్మ, తిమ్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పం చులు రాధ, దిల్షాద్, చంద్రకళ, నాగము నీశ్వరనాయుడు, విష్ణుమూర్తి, వెంక టేసు, ఏవో లోకేశ్వ రరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# రూ.5కోట్లకు పైగా ఖర్చు చేసి వచ్చారు..

**బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారా.. ఫ్యాక్షన్‌కు జీవం పోయడానికి వచ్చారా.. మాజీ మంత్రి పల్లె...**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో అనుకోకుండా జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ కు జీవం పోయడానికి వచ్చినట్టు ఉన్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూరతో కలిసి రఘునాథరెడ్డి మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య అనుకోకుండా జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకొని హంగామా చేస్తూ రాజకీయ రంగు పులుముతూ నానా హంగామా చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ఐదు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి పరమార్శకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎంత ఇచ్చి ఆదుకున్నాడన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా హెలిప్యాడ్ వద్దకు వైకాపా శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరి అక్కడ గంధరగోళం సృష్టించాయని, రహదారి మార్గం గుండా వెళ్లడానికి మార్గం సుగుమం



చేసుకొని పోలీసులపై నిందలు వేశారన్నారు. కోడి కత్తి, గులకరాయి డ్రామాలు లాగా హెలికాప్టర్ డ్రామా ను ప్లే చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారని, అయితే జగన్మోహన్ రెడ్డి పోలీసుల బట్టలు ఊడదీస్తామని పేర్కొనడం సమంజసంగా లేదన్నారు.

## రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలో ఈవీపీ మోడల్ టెస్ట్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కృష్ణం రెడ్డి పల్లి సమీపంలో ఉన్న రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలో ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏ.వి. ఎస్) ఆధ్వర్యంలో ఈవీపీ మోడల్ టెస్ట్ ను ఆఫ్ లైన్ లో బుధవారం నిర్వహించారు. ఈ టెస్ట్ కు వివిధ ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు దాదాపు 1000 మంది హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ వై పద్మనాభరెడ్డి, ఏపీఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తురకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఈవీపీ సెట్ లో విద్యార్థులు భయాందోళన గురవకుండా.. పరీక్ష ప్రశ్న పత్రం ఎలా వస్తుందో.. విద్యార్థులకు అవగాహన కోసం మోడల్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంటర్లో బైపిసి చదివిన విద్యార్థులు ఫార్మసీలో చేరడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎంపీసీ చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ చేయడం ద్వారా వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాటాలే కాకుండా.. విద్యార్థుల కు ఉపయోగపడేలా మోడల్ టెస్ట్ నిర్వహించినట్లు ప్రసాద్ తెలిపారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

## – హాకీ పోటీ విజేతలకు ట్రోఫీల పంపిణీలో మంత్రి సత్యకుమార్





**ధర్మవరం మేజర్ న్యూస్:** క్రీడా పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు, ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 6 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. చివరి రోజు బుధవారం సెమీఫైనల్, ఫైనల్ నిర్వహించారు. సెమీ ఫైనల్ లో తిరుపతి-కాకినాడ (0-1), అన్నమయ్య-కడప (4-5), కాకినాడ- కడప (2-0), అన్నమయ్య-తిరుపతి (3-1),(సూట్ అవుట్) సెమీఫైనల్ పోటీలు జరిగాయి. తదుపరి ఫైనల్ పోటీల్లో కాకినాడ -కడప (2-0), విన్నర్స్ గా కాకినాడ, సెకండ్ లో కడప జిల్లా, థర్డ్ లో అన్నమయ్య జిల్లా కైవాసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, హాకీ క్రీడలో పాల్గొన్న వారందరికీ కూడా అభినందనలు తెలుపుతూ, గెలుపొందిన వారికి పథకాలు మరియు ట్రోఫీలు అందించారు.

ఈ హాకీ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ టర్ఫ్ కోర్టును వీలైనంత త్వరలో ధర్మవరంలో ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ధర్మారంలో ఏ క్రీడలైనా సరే రాష్ట్ర జాతీయ స్థాయికి వెళుతుండడం నిజంగా నిర్వాహకులు యొక్క కృషి శ్రమ అని తెలుపుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్య రాజు, కోశాధికారి తామస్ పీటర్, హాకీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, ఉడుగుల రామచంద్ర, ఊకా రాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న, అరవింద గౌడ్, చందు, డైరెక్టర్లు మారుతీ ప్రసాద్, ఇర్షాద్, అమురుద్దీన్, కిరణ్, జిల్లా హాకీ కోచ్, జిల్లాల హాకీ అధ్యక్షులు,కార్యదర్శులు పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, మైనార్టీ నాయకులు, డోలా రాజారెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, పోతుకుంట రాజు, శ్యామ్ రావు, కంచం లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీలో మరోసారి లొల్లి...

## – పట్టించుకోని అధికార యంత్రాంగం – వరుస కథనాలు ప్రచురించిన పట్టించుకోని ఉన్నతాధికారులు – ఇష్టానుసారంగా సిబ్బంది వ్యవహారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బుధవారం సిబ్బంది వ్యవహారం మరోసారి లొల్లి లొల్లిగా సాగింది. ఆసుపత్రిలోని సిబ్బంది తమ స్వార్థం తో అక్కడికి వచ్చే రోగులనే కాదు తోటి సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తూ ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని గతంలో సూర్య దినపత్రిక వరుస కథనాలను ప్రచురించిన అధికారులు తమ మొద్దు నిద్రలో నిద్రపోతూ........... మంత్రి పర్యటన ఉంది అయిన వెంటనే చర్యలు తీసుకుంటామని కంట చూపు చర్యగా వ్యవహరించారు. అది కాస్త బుధ వారం మరోసారి లొల్లి లొల్లిగా మారింది. ఏకంగా బెదిరింపులకు పాల్పడినట్లుగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగంలో కనీసం వాటిపై చర్యలు లేకపోవడంతో సూపర్ స్పెషాలిటీ వ్యవహారంలో తీవ్రమైన విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరానే గట్టి నమ్మకంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అక్కడి వైద్యులనే బెదిరింపు చర్యలకు దిగుతున్నారని అక్కడి వైద్యులు బెంబేలెత్తిపోతున్నారు. అధికార యంత్రాంగం కేవలం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే తమ మక్కాన్ వేసి సూపర్ స్పెషాలిటీ పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేస్తారు. దీంతో అక్కడ సిబ్బంది వ్యవహారం ఆడింది ఆట పాడింది పాటగా మారింది. దీంతో బుధవారం కూడా సిబ్బంది రచ్చ రచ్చ లేపారని వైద్యం కోసం వచ్చిన రోగులు ఇదేంటి దౌర్భాగ్యం అని బహిరంగంగానే వారి ఎదుట చెప్పి వెళ్లిపోయారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇప్పటికైనా పట్టించుకోండి మహాప్రభు..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు దౌర్భాగ్యంగా మారుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా తగిన చర్యలతో అక్కడి సిబ్బందిని కట్టడి చేయండి అంటూ రోగులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

# జగన్.. ఫ్యాక్షన్ రాజకీయాలు మానుకో..

## – మా నాయకుడు చంద్రబాబు అనుకుంటే నువ్వు బయట తిరగలేవు – ఆర్డీసీ కడప జోనల్ చేర్మెన్ పూల నాగరాజు వార్నింగ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జగన్ మోహన్ రెడ్డి రెచ్చగొట్టే ధోరణి, ఫ్యాక్షన్ రాజకీయాలు మానుకో ? ఇది మంచి పద్దతి కాదు. ప్రజాస్వామ్య పద్దతిగా వ్యవహరించు. మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్నాడు కాబట్టే నీవు బయట తిరగ గలుగుతున్నావు. మా నాయకుడు అనుకుని ఉంటే నీవు బయట తిరగలేవు అంటూ ఆర్టీసీ కడప జోనల్ చేర్మెన్ పూల నాగరాజు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ డిపో, బస్టాండ్ పరిశీలనకు బుధవారం వచ్చిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అనంతపురం జిల్లా, రామగిరి మండలం పాపిరెడ్డి పల్లికి మంగళ వారం వచ్చిన జగన్ పోలీసుల పై



మాట్లాడిన మాటలను పూల నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ పుట్టిందే జగన్ ఇంట్లో అని, ఆయన పాలన అంతా ఫ్యాక్షన్ మయమని ఆరోపించారు. గతంలో సుమారు 60 నుండి 70 మంది దాకా పోలీసులు, టీడీపీ నాయకులను పొట్టనబెట్టుకున్నావని విమర్శించారు. తమాషా చేస్తున్నావా? నీవు ఏమి చెప్పినా అది జరుగుతుందనుకున్నావా? నిరంతరం రాజకీయాలు మానుకో. గత ఎన్నికల్లో ప్రజలు టీడీపీ కూటమిని 164 స్థానాల్లో గెలిపించి, వైఎస్సార్సీపీని 11 స్థానాలకు పరిమితం చేసినా నీకు బుద్ధి రాలేదా? అని ఎద్దేవా చేశారు. సాధ్యమైతే ప్రభుత్వానికి సహకరించు, లేకపోతే ఇంట్లో కూర్చో అని హితబోధ చేశారు. నిరంతరం ప్రజా సంరక్షణకై పాటు పడుతున్న పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వైఎస్ జగన్ వెనక్కి తీసుకుని, పోలీసులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో రాష్ట్ర వెనుకడబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి సహకారంతో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉచిత కుట్టు శిక్షణా (టైలరింగ్) కేంద్రా న్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఇప్పటి రోజుల్లో కుటుంబ పోషణలో మహిళల పాత్ర చాలా కీలకమని అన్నారు. శింగనమల నియోజక వర్గానికి 500 మంది కుట్టుమిషన్ల కోసం ఆన్ లైన్ చేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణా జిల్లా కోఆర్డినేటర్ రవినాయక్,నియోజకవర్గ కోఆర్డినేటర్ గీతా,ఎంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ బ్రహ్మయ్య, సిడిపిఓ ఉమా శంకరమ్మ,హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు,టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, సీనియర్ నాయకురాలు మారుతీ నాయుడు,మాజీ జెడ్పీటిసి షాలిని చితంబరి దొర,సర్పంచ్ గాండ్ల రమేష్ , మాసుల చంద్రమోహన్, చిన్న ఆంజనేయులు, పట్నం నాగేష్ ,బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లాయర్ ఈశ్వర్ రెడ్డి, గుర్రం లక్ష్మీనారాయణ, బోయ సత్యనారాయణ,కాయల అనిల్ కుమార్ యాదవ్, కాయల రమణయ్య యాదవ్,మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్ ,బోయ సుధాకర్ ,పరుశురామ్ ,నవీన్ , కొయ్యగూర పెద్దన్న,జడేజా,మాసుల ప్రకాష్ , పుల్లయ్య,రాజబాబు,నన్నసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వంటగ్యాస్ ధర అమాంతంగా పెంచి నిరుపేదలను ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గపు చర్యగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మధుసూదన్ మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగి నిరుపేద, మధ్యతరగతి ప్రజలు వాటిని కొనలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. వంటగ్యాస్ సిలిండర్ పై అదనంగా రూ.50లు పెంచి పేదలను మరింత ఇబ్బందులకు గురిచేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని సూచించారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకే వంటగ్యాస్ భారాన్ని ప్రజలపై మోపుతున్నారని విమర్శించారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేదంటే



సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. సంబంధిత వినతిపత్రాన్ని రెవెన్యూ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు, సిద్దప్ప, మురళి, వీరాంజనేయులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై 11న ధర్నా

**-సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని చెన్నకేశవపురం నందు 650-2 సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. బుధవారం ఎన్జీవోహోమునందు ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్స్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జింక జలపతి , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు హాజరయ్యారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ 650-2 సర్వే నంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనర్హులైన వారు డూప్లికేట్ పట్టాలు చేయించుకుని కట్టడాలు నిర్మిస్తున్నారు. వారి పట్టాలను వెంటనే తొలగించి నిజమైన ప్లంబర్ కార్మికులకు న్యాయం చేయాలని కలెక్టర్,



ఆర్డీవో, ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారులు స్పందించి నిజమైన కార్మికులకు న్యాయం చెయ్యకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బుడగ వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజ,ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, గోవింద రాజులు, అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆంజనేయులు, తాజ్, రామ సుబ్బయ్య, చిన్న, మసూద్, సురేంద్ర, నాగేంద్ర, దాదా పీర్, రామకృష్ణ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ జగన్

# పోలీసులకు క్షమాపణ చెప్పాలి

**-దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలు**

**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర పోలీసులపై అవమానకర రీతిలో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి క్షమాపణ చెప్పాలని ఏపీ దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలు డిమాండ్ చేశారు. ముత్యాలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం జగన్మోహన్ రెడ్డి వాడిన పదాలు అతని స్థాయికి తగ్గవి కాదన్నారు. పోలీసులకు బట్టలు విప్పదీస్తాం ఉద్యోగాలు ఊడదీస్తాం అంటూ పేర్కొనడం అహంకార పూరితానికి నిదర్శనం అన్నారు. ఒక పార్టీకి అధ్యక్షుడు అయి ఉండి ఒకసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి కూడా పోలీసులపై విరుచుకు పడడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పోలీసులను అవమానపరిచినందుకు వెంటనే జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు లేకపోతే మీకు భద్రత ఎవరు కల్పిస్తారో మీరు చెప్పగలరా. ఎవరైనా పోలీసు అధికారులలో ఒకరో ఇద్దరో తప్పు చేస్తే ప్రశ్నించాలి కానీ పోలీస్ డిపార్ట్మెంట్



అంతటికీ కూడా ఆపాదించి వ్యవస్థను నిందించి అవమానపరిచే విధంగా మాట్లాడడం మీకు మంచిది కాదని ఆయన హితవు పలికారు. అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజలగా మేము మిమ్ములను ప్రశ్నిస్తున్నాం.పోలీసులు లేకపోతే శాంతి భద్రతలను ఎవరు కాపాడతారో మీరు సమాధానం చెప్పగలరా.మీకు భద్రత కల్పించేది కూడా పోలీసు అధికారులే అన్న విషయం మరిచిపోయి మాట్లాడడం మీకే మంచిది కాదన్నారు.పోలీసుల పైకి ప్రజలను మీ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడడం కూడా మీకు తగదన్నారు. మీరు ప్రసంగించిన తీరు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లాగా ఉండడంసిగ్గుచేటు అన్నారు. ఎవరు ఇచ్చిన స్క్రిప్టును చదివే దౌర్భాగ్యపు స్థితికి రావడం మీ పార్టీ పనితీరుకు ఇదే నిదర్శనం అన్నారు. హెలికాప్టర్ దగ్గరికి మీ నాయకులు కార్యకర్తలు దూసుకు రావడం వాస్తవము కాదా వీటికి ఏమి సమాధానం చెప్పగలరు బాధిత కుటుంబాన్ని పరామర్శ మాటున కులాల మధ్యలో చిచ్చు పెట్టి రాజకీయం చేయడానికి వచ్చినట్టుగా ఉందన్నారు

# షాదీఖానాకు నిధులు మంజూరు...ముస్లిం మైనారిటీల హర్షం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన షాదీఖానా కు ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ 50 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు పట్టణ ముస్లిం మైనారిటీలు కూటమి ప్రభుత్వం నకు ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా షాదిఖానా ఆవరణంలో జరిగిన సమావేశంలో ముస్లిం నాయకులు మాట్లాడుతూ గతంలో ఉన్న షాదీఖానా కమిటీని రద్దు చేస్తూ కొత్త కమిటీ ద్వారా పయ్యావుల సోదరుల సహకారంతో, అలాగే ముస్లిమ్ ల ఐక్యత తో నూతన షాదీఖానా ను అత్యాధునిక సౌకర్యాలతో యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ముస్లిం మైనారిటీలకు అందుబాటు లోకి తెస్తామని తెలిపారు. గత ప్రభుత్వం లో సున్న నాయకులు అప్పటి మైనార్టీ మంత్రి అంజాద్ బాషా ను పలుమార్లు ఉరవకొండ కు పిలిపించి షాదీఖానా గురించి తెలియజేసినా, జిల్లా వక్ఫ్ బోర్డ్ ల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఒక్క రూపాయి కూడా



విడుదల చేయించడంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జగన్ ప్రభుత్వం విఫలం చెందింది. మొదటినుంచి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు గానే విశ్వేశ్వరరెడ్డి వాడుకొని తను రాజకీయంగా లబ్ది పొంది, మోసం చేసి చివరికి మైనారిటీలకు ఏమిచేయలేక తన అసమర్థత ను చూపించుకున్నాడు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పయ్యావుల సోదరులు మైనార్టీల పట్ల చిత్తశుద్ధి తో దాదాపు 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం ద్వారా మంత్రి గారు మా పట్ల చూపించిన ఆదరణ కు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ లు ఖలందర్, రహంతుల్లా, అల్లా బకాష్, హోతూరు బాషా, రఫిక్, ముస్తూరు బాషా, అన్వర్, సలీం, జబ్బార్, యూనుస్, మెకానిక్ రెహమాన్, సద్దాం, బాషా తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరాగాంధీ

## ఆశయాల సాధనకు పోరాడుతాం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇందిరాగాంధీ ఆశయ సాధనకోసం పోరాడుతామని ఎన్ఎస్ యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు రావులచెరువు సురేశ్ పేర్కొన్నారు. ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణంలో కేక్కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలను అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తమజాత గాళ్లకి దారాదత్తం చేసు బిన్నాడ నిమిడిపడ్డారు. ఉన్నతస్థాయి విద్యావకావాలు కోసం అనునిత్యం శ్రమిస్తున్న నిరుపేద విద్యార్థులు, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుజీవితపోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈయూఐ పట్టణ అధ్యక్షుడు బండారు చైతన్య,గోవర్ధన్ పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్షోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఏడవ పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో పిడి ఎం నాగమణి, సిడిపిఓ డాక్టర్ బివన్ శ్రీదేవి, ఏ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ల అరుణమ్మ, సురేఖ బుధవారం బెలుగుప్ప అంగన్వాడి సెంటర్ మూడు లో పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పోషణ పక్వాడ ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జరుపుకుంటామని ఇందులో ఉన్న 4థీమ్స్ మొదటి 1000 రోజుల (గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు) సంరక్షణపై శ్రద్ధ వహించుట,లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషన్ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సీఎంఏఎం) అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడం వంటి కార్యమాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ అంగన్వాడి కార్యకర్తలు మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ వాళ్ళందరి భాగస్వామ్యంతో ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో పాల్గొని పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



## శ్రీ రామ్ రెడ్డి తాగునీటి కార్మికుల నాల్గవ రోజుకు చేరిన సమ్మె

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం నీటి కార్మికులు తమ సమస్యల తీర్చాలంటూ స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి ఇన్చార్జి తహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సభ్యులు నాగరాజు, శ్రీరామ రెడ్డి సంఘం పథకం జిల్లా కార్యదర్శి రాము, మండల నాయకులు శివకుమార్, ప్రకాష్, అంజి, రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని అనువైన చోట ప్రతిష్టించండి

**తహసిల్దార్ కు విన్నపం**

**శింగనమల, మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం ఎమ్మార్వో ఆఫీసు కాంపౌండ్ లో ఎటువంటి పూజలు నివాళులు అర్పించడానికి వీలు లేనటువంటి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అందరి కుల సంఘాల సమక్షంలో అధికారికంగా పంచనామా చేసి అక్కడి నుండి తొలగించి మరో అనువైన ప్రాంతంలో ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు సర్పంచ్ బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ విన్నవించారు. బుధవారం ఈ సందర్భంగా తహసిల్దార్ ను కలిసి వెలవెలబోతున్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి దళిత సోదరులంతా చెలించిపోతున్న ఉదాంతాన్ని అధికారికి వివరించారు. లిఖిత పూర్వకంగానే తహసిల్దార్ కు విన్నవించి, ఈ మహోన్నత కార్యక్రమానికి అందరూ కుల సంఘాలు వారు సహకరించవలసినదిగా కోరారు.



# టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గుంతకల్లు అర్బన్ మేజర్ న్యూస్ :** ఇటీవల తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టి కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సందర్బంగా కేంద్ర పార్టీ కార్యాలయం నుండి సభ్యత్వం కార్డులు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాంకి అందించడం జరిగింది. బుధవారం గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పట్టణంలోని టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం ఎండనక వాననక తిరిగి పార్టీని అధికారం లోకి తేవడానికి కృషి చేసిన పార్టీ ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదములు అని కచ్చితంగా అందరిని గుర్తు పెట్టుకుని వారికి తగిన గుర్తింపునిస్తానని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి గుంతకల్లు పట్టణ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిఆర్ఎం ఆఫీస్‌లో సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డితో కలిసి గుంతకల్లు పట్టణం డిఆర్ఎం ఆఫీస్ నందు సమావేశానికి హాజరవడం జరిగింది. ఈ సందర్బంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఎస్ఆర్సి సౌత్ సెంట్రల్ రైల్వే నందు ఒక సభ్యుడి గా నేను ఎంపిక అవడం చాలా సంతోషం, నన్ను ఎంపిక చేసిన పెద్దాయన చంద్ర బాబు నాయుడుకి కృతజ్ఞ తలు అని తెలిపారు. ఎస్ఆర్సి కమిటీలో 18మంది సభ్యులు ఉంటారని అలాగే గుంతకల్లు పట్టణం లో ఉన్న రైల్వే సంబంధిత అంశాలు హనుమాన్ సర్కిల్ ఓవర్ బ్రిడ్జి మరియు కసాపురం రోడ్డు నందు గల బ్రిడ్జి ఎత్తు అలాగే ప్రయాణికుల ఇబ్బందులు ఏమైనా ఉన్నాయని అని ఈ కమిటీ మీటింగ్ లో చర్చించడం జరిగింది అని గుమ్మనూరు జయరాం తెలిపారు. పట్టణంలోని ప్రజా శ్రేయస్సు కొరకు కలిసి పని చేసి ప్రజల నుండి ఇది మంచి ప్రభుత్వం అని అనిపించు కుంటామని తెలిపారు.



# మహా కుంభమేళాలో పాల్గొనడం నా అదృష్టం

- ఆలూరు సాంబశివారెడ్డి



**శింగనమల, మేజర్ న్యూస్ :** శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజారోహణం, మహా కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని సీనియర్ వైసీపీ నాయకులు, ఎస్ఆర్ఐటి అధినేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం గ్రామంలో నిర్మితమైన ఈ ఆలయానికి మా తల్లిదండ్రులైన అలూరు నారాయణమ్మ, అలూరు సుంకి రెడ్డి స్మృతిగా మా కుటుంబం తరపున రూ. 30లక్షల పూర్తి వ్యయాన్ని భరించగలగడం మా అదృష్టంగా భావిస్తున్నాము. ఈ మహా ధార్మిక కార్యాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించి, ప్రతీ చిన్న విషయాన్ని శ్రద్ధగా చూసుకొని, ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన నా అన్న అలూరు రమణా రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఆయన త్యాగం, శ్రమ, భక్తి నిజంగా మా కుటుంబానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ, భక్తులకు, బంధుమిత్రులందరికీ మనఃపూర్వక ఆహ్వానంతో మూడు రోజుల శ్రద్ధతో నిర్వహించబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తప్పకుండా పాల్గొని భగవంతుని ఆశీర్వాదాలను పొందాలని ఆహ్వానిస్తు న్నాన న్నారు. ఈ ఆలయం తరతరాలుగా గ్రామానికి శాంతి, ఐక్యత, భక్తిశ్రద్ధల కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని,మనమంతా ఒక్కటై ఈ పుణ్యకార్యాన్ని విజయవంతం చేద్దామన్నారు. బుధవారం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ఆరోహణము, పూజా కార్య క్రమాలు జరిగాయని, నేడు గురువారం శ్రీ సీతారాముల వారికి అభిషేకము రేపు శుక్రవారం విఖ్యాత పండితుల ఆగమ శాస్త్ర ప్రమాణాలతో విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం మరియు సాయంత్రం కళ్యాణోత్సవం ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేశారు.

# మార్క్ శంకర్ కోలుకోవాలని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చిరంజీవి మార్క్ శంకర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని గుంతకల్లు పట్టణం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన బాధ్యుడు వాసగిరి మణికంఠ సూచనలతో జనసేన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగపూర్‌లో మంగళవారం చోటు చేసుకున్న స్కూల్ అగ్నిప్రమాదం ఘటనలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం దురదృష్టకరం. ఈ ప్రమాదంలో ఆ చిన్నారుడు కి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ప్రస్తుతం మార్కు శంకర్ సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని హనుమన్ సర్కిల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసైనికులు భగవంతుని వేడుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఈ సమయంలో ధైర్యంగా ఉండేందుకు ఆ భగవంతుడు శక్తిని ప్రసాదించాలని, మార్క్ శంకర్ త్వరగా ఆరోగ్యవంతుడిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, గుంతకల్లు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, వీరమహిళ శ్రీమతి ఈరమ్మ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, కథలవీధి అంజి, పామయ్య, సుబ్బయ్య, దాదు, వెంకటేష్, పెంచల్, శ్రీరామ్, నాని, ధోనిముక్కల విజయ్, లారెన్స్, అమర్, అనిల్, రైల్వే రాము, సునీల్, గంగాధర్, కళ్యాణ్, నాగేంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రకృతి విలయానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట

## -ప్రభుత్వమే ఆదుకోవాలంటున్నా రైతన్నలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రకృతి విలయానికి కనేకల్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గాలి వానలకు మొక్కజొన్న పంట నేలమట్టం అయింది. దాదాపు వందలాది ఎకరాల్లో పంటలను నష్టపోయారు రైతన్నలు. బుధవారం సాయంత్రం కురిసిన గాలి వానలకు మండల పరిధిలోని కనేకల్ క్రాస్ మరియు పుల్లంపల్లి పూలచెర్ల కొత్తపల్లి గ్రామాల్లోని మొక్కజొన్న పంట నేలకు ఒరిగింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. ఈ పంట మొత్తం నేల నేలమట్టమయింది. అలాగే పుల్లంపల్లి వీరేశ్ అనే రైతు పొలం కూడా నీలమట్టమయింది. ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంటను చూసి రైతు సంతోషపడేలోపే ప్రకృతి యమపాశం గా తయారై వాన గాలి రూపంలో రైతును చావు దెబ్బ కొట్టింది. కనేకల్ మండలంలోని వందల ఎకరాల్లో పంట నష్టపోయుంటారని రైతులు తెలిపారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వమే ఆదుకునేలా చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పేద ప్రజల పెన్నిధి స్వర్గీయ ఫాదర్ ఫెర్రర్ 1%ా%5వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కుందుర్పిలో బుధవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఫాదర్ ఫెర్రర్ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వైబి ఓబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఆర్డిటి మహిళ డైరెక్టర్ విశాల ఫెర్రర్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, నీరుగంటి శ్రీరాములు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున్ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఫాదర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఒకరికొకరు సహాయం చేసుకోవడం చాలా అవసరం ఉన్నారు. అందులో భాగంగానే ఎఫ్ ఇ ఎఫ్ ద్వారా అనేక సహాయాన్ని పేద ప్రజలకు అందించడం చాలా సంతోషకరమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలను వేలాది మంది పేద ప్రజలు కన్నుల పండుగ చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. మండల వ్యాప్తంగా అనేక మంది మహిళా సభ్యులు హుండీల ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వందలాది మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామికి పడిపూజ మహోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం చెరువు కట్ట రోడ్ల వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం 18 మెట్లకు పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన స్వామి వారికి గంగపూజ పంచమృ తాభిషేకాలు నేయాభిషేకం అభిషేకం పూజల నిర్వహించి సాయంత్రం 6 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించి మంత్రపుష్పం అష్టోత్తరం మా మంగళహారతి తదితరులకు పూజ నిర్వహించారు. అనంతరం 18 మెట్లను పుష్పాలతో అలంకరించి పొడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విషు పూజకుపోయే స్వాములు బాలకృష్ణ, నాగార్జున, సుధాకర, వినయ్, ప్రశాంత్ తదితరులు పూజలు నిర్వహించారు. గురుస్వామి అవ్వ తిమ్మప్ప నాగప్ప ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం, సోమశేఖర్ రెడ్డి, విజయనంద, ప్రకాష్, ఉదయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పట్నం నాగేష్ విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం వైద్యులు మరియు వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో వున్న స్పెషలిస్ట్ డాక్టర్లు అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్యశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వైద్య సిబ్బందికి తెలియజేశారు.అనంతరం టిడిపి నాయకులు పట్నం నాగేష్ 30 వేలు విలువచేసే ఫ్రిజ్ ని ప్రభుత్వ ఆసుపత్రికి విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మరియు వైద్యులు,వైద్య సిబ్బంది ఫ్రిజ్ దాత పట్నం నాగేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఫ్రిజ్ అందుబాటులోకి రావడంతో మరిన్ని మందులను భద్రపరుచు కోవచ్చని వైద్య సిబ్బంది తెలియజేశారు.అనంతరం వారు పట్నం నాగేష్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ప్రవీణ్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్ , డాక్టర్ పుష్పలత మరియు వైద్య సిబ్బంది పలు శాఖల అధికారులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** సత్యసాయి జిల్లా ఎన్.పి కుంట హాస్టల్ వార్డెన్ ఆంజనేయులు అక్రమాల పై విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కోరారు. ఈ మేరకు శ్రీ సత్య సాయి జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి కి బుధవారం వారు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.అనంతరం మంజుల నరేంద్ర మాట్లాడుతూ %చీ్రా% కుంట, తలపుల ప్రభుత్వ బీసి బాలుర వసతి గృహం వార్డెన్ ఆంజనేయులు హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన భోజనం పెట్టకుండా వారి కడుపు కొడుతున్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు,మా దృష్టికి తీసుకువచ్చారని వార్డెన్ ఆంజనేయులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాస్టల్ కు వెళ్లి విద్యార్థుల బాగోగులు చూసుకోవలసి ఉండగా రెగ్యులర్ గావిధులకు హాజరు కావడం లేదనీ, దాంతో ప్రతిరోజు హాస్టల్లో ఉన్న విద్యార్థుల పేర్లు నమోదు విషయంలో కూడా అక్రమాలకు పాల్పడుతున్నారనీ. మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు చికెన్ తోపాటు 5 రోజులు కోడిగుడ్డు అందించాలని, ఉన్న గుడ్లతో సరిపెడు తున్నారని మెను ప్రకారం ఆహారం అందించలేదని, చాలీచాలని భోజనం పెట్టి విద్యార్థులు కడుపు కొట్టడం తోపాటు బోగస్ పేర్లు నమోదు చేయనుకోని ప్రభుత్వం నుండి వస్తున్న మెస్ చార్జీలు పొందుతున్నారని, గతంలో కూడా ఇతనిపై అనేక అవినీతి ఆరోపణలపై పత్రికల్లో కథనాలు వచ్చాయని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కావున వార్డెన్ ఆంజనేయులు అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. బహుజన సమాజ్ పార్టీ సాకే వినయ్, హరి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి-సిపిఎం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నానాటికి పెరిగి పోతున్న నిత్యావసర ధరలతో సతమతమవుతున్న సామాన్యుడిపై అదనపు భారం పడేలా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు పెంచడం అమానుషమని, పెంచిన ధరలను వెంటనే తొలగించాలని సిపిఎం నాయకులు మండల కేంద్రం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. జీవన ప్రమాణాలు పెరగక సామాన్యుడు, పంటలు పండగ రైతాంగం, ఉపాధి ఉద్యోగాలు లభించక నిరుద్యోగులు, స్వావలంబన లేక మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న ప్రస్తుత తరుణంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ల నిర్లక్ష్యం కారణంగా నిత్యవసర సరుకులు ధరలు నానాటికి పెరిగి పోతూ ప్రజలపై అదనపు భారంగా మారాయి. దానికి తోడు నిత్యావసర సరుకులైన పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచడం వలన అన్ని రంగాల పైన వాటి ప్రభావం పడుతుందన్నారు. సామాన్యుల ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. పెంచిన పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆటోకు తాడు కట్టి కేంద్ర ప్రభుత్వ విధానానికి నిరసన తెలు పుతూ పురవీధులలో వారు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాన్, రైతు సంఘం అధ్యక్షుడు పోతులయ్య, నాగప్ప, చాంద్ బాషా, అల్లా బకాష్, చికెన్ రఫీ, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్య పరిష్కరించాలి

**- తహసీల్దార్, ఎంపీడీవో లకు**

**ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి**



**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపల్లి గ్రామం నుంచి ప్రధాన రహదారికి కలిసే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఎంపీడీవో నరసింహమూర్తి కి ఏఐకేకే ఎంఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి వి. రంగనాయకులు మాట్లాడుతూ కొత్తపల్లి, నాగేపల్లి గ్రామా లలో దాదాపు రెండు వేలకు పైగా జనాభా ఉన్నారని తెలిపారు. అయితే ఈ గ్రామాల నుండి ప్రధాన రహదారికి కలిసే రోడ్డు గుంతల మయంగా అస్తవ్యస్తంగా మారిందని వాపోయారు. సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మొత్తం కంకర గా మారడం నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నానని వాపోయారు. ఈ రోడ్డు గుండానే నిరంతరం గార్మెంట్ పనులకు ప్రజలు వెళ్తున్నారని, అలాగే విద్యార్థులు పాఠశాలలకు వెళుతుంటారు. రైతులు తమ పండించిన కూరగాయలు, ఇతర వాణిజ్య పంటలు అమ్మకాలకు, ఇతర పనులపై మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అయితే రోడ్డు దుర్భర స్థితికి చేరుకోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నట్లు వాపోయారు. వెంటనే రోడ్డు మరమ్మతుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అని ప్రజలతో సేకరించిన సంతకాలను సేకం అధికారులకు నాయకులు అందజేశారు. స్పందించిన అధికారులు ఈ విషయ మే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డును అభివృద్ధి చేసేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేకేఎంఎస్ జిల్లా నాయకులు కీర్తి ,శంకర్ రెడ్డి, ప్రసూన్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన బూత్ కమిటీ కన్వీనర్



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్, బూడిద గడ్డ వీధులలో బుధవారం 237 బూత్ కమిటీ కన్వీనర్ చాకివేల శిరీష, మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేశాయ్ రమణా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుమారు కోటికి పైగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, దేశంలోనే అగ్రస్థానం లో ప్రాంతీయ పార్టీ కోటి సభ్యత్వాలను చేయడం జరిగిందని వారు తెలిపారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు పొందిన కార్యకర్త ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి సుమారు ఐదు లక్షల ప్రమాద బీమా అందుతుందని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశాయి రమణారెడ్డి, 237 బూత్ కమిటీ కన్వీనర్ చాకివేల శిరీష, యూనిట్ ఇంచార్జ్ మహబూబ్ భాష , ఉపాధ్యక్షుడు చిన్న కుళ్లాయప్ప, సీనియర్ నాయకులు మహబూబ్ బాషా, లాలు, రామచంద్ర, హైదర్వలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్:** పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి పోయిన ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఫెర్రర్ విగ్రహం వద్ద ఆర్డిటి సీవో కుషీదా ఆధ్వర్యంలో ఆర్ డి టి సంఘ సభ్యులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల జీవితాలను మెరుగుపరచడానికి తన జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి విన్సెంట్ ఫాదర్ అని, ఆయన స్థాపించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పేదల అభివృద్ధికి గృహాలు నిర్మాణం, పాఠశాలలు నిర్మాణాల తో పాటు ఆర్థిక సాయం అందించి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం స్పందించు సహాయం అందించు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ డి టి సిబ్బంది, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం




**తాడిమర్రి మేజర్ న్యూస్** తాడిమరి మండల కేంద్రంలోని మేడిమేకలపల్లి గ్రామంలో ఫౌండేషన్ అధినేత యర్రగంగు వెంకటేష్ కాలేజీ ఆవరణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు /రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అందరికీ సుగంధ వాటర్ మంచినీరు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఎండాకాలం రోడ్డున వెళ్లే వారందరికీ మంచి నీరు వారి దాహర్తి తీర్చాలని అందువల్లే ఈ చలివేంద్రం ప్రారంభించామని కాలేజీ పిల్లలకు దారిన వెళ్లే బాటసారిలు ద్విచక్ర వాహనదారులకు ఈ చలివేంద్రం చాలా ఉపయోగకరమని ఆయన తెలిపారు అనంతరం చలివేంద్రం కార్యక్రమానికి చేసిన వారందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం అల్పాహారం తేనీరు ఏర్పాటు చేశారు మేడిమేకలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల ఖాతాల్లోకి ఈపీఎఫ్ సొమ్మును జమ చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని 309 మంది ఇంజనీరింగ్ కార్మికులకు 2011 సంవత్సరం నుంచి బకాయి ఉన్న ఈపీఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాల్లో జమ చేయించాలని జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన ఈపీఎఫ్ సొమ్ము 14 సం,,లు గడిచినా ఇంతవరకూ జమ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.అధికారులకు రావాల్సినవి క్రమం తప్పకుండా తీసుకుంటూ కార్మికుల విషయంలో ఈ విధంగా చేయడం సరికాదన్నారు.14 సం,,లో ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు.ఈపిఎఫ్ కార్యాలయానికి సరైన రికార్డులు సమర్పించడం లేదన్నారు,ఎంతమంది కమీషనర్లు మారినా ఈపిఎఫ్ సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. తక్షణమే చొరవ చూపి ఈపీఎఫ్ సొమ్మును జమ చేయించాలని డిసిఎల్ ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్,నాయకులు బాలు,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

## – సిపిఎం నాయకులు డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్ : – సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం నాయకులు , కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 250 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ఈరోజు 900 రూపాయలు పెంచుతూ. గ్యాస్ ధరతో పాటు డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకులు పెద్ద ఎత్తిన పెంచడం జరిగిందన్నారు. ఒకపక్క పేదల పైన భారాల మోపుతూ మరోపక్క కార్పొరేట్లు అయిన అదాని ,అంబానీ ఆస్తులు పెద్ద ఎత్తున పెరగడానికి సహకరిస్తూ వారి తీసుకున్న బ్యాంకు అప్పులు మాఫీ చేస్తూ సామాన్యులకు వ్యతిరేకంగా బడా బాబులకు అనుకూలంగా పరిపాలన సాగిస్తున్నారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తుకు రాకుండా మతం ,కులం పేరుతో సున్నితమైన విషయాలలో కలగజేసుకొని మనుషుల మధ్య చిచ్చులు రేపు తు, మరో పక్క నిరుద్యోగం పెంచుతూ , ప్రభుత్వ ఆస్తులు బడా బాబులకు అమ్ముతూ, సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ గాని ,వైయస్సార్ జగన్ గానీ మోడీకి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితి లేదు,వీరు ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలకు మోసం చేస్తూ మోడీతో జత కడుతున్నారు. రాష్ట్రానికి కేంద్రం ఎంత అన్యాయం చేసిన చంద్రబాబు, జగన్ మాట్లాడడం లేదు. నిరంతరం ప్రజల పక్షాన సిపిఎం పార్టీ గా పోరాడుతానే ఉంటాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ వీఆర్ రాము, కో కన్వీనర్ రామకృష్ణ,సిపిఎం పార్టీ నాయకులు రాజప్ప ,నాయకులు బాబావాలి ,నందీశ్వర, రామాంజనప్ప, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ,రమణ,మూర్తి ,జయ రాములు, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జయరావు భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని ఎనుము లపల్లి గ్రామంలో ఉన్న జడ్జి రాకేష్ తండ్రి జయ రావు భౌతికకాయాన్ని సందర్శించి జడ్జి కుటుంబాన్ని పరామర్శిం చారు. బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. మృతి చెందిన జయరావ్ భౌతికకాయానికి సందర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీ మంత్రి పుట్టపర్తి మున్సిపల్ టీడీపీ కన్వీనర్ రామాంజినేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బెస్త చలపతి, గంగన్న,రామారావు, కౌన్సిలర్ లక్ష్మీపతి, సాముకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, లెక్కల య దుభూషణ్, గుట్లపల్లి గంగాద్రి, కూటమి నాయకులు బిజెపి జిల్లా నాయకులు లాయర్ హరికృష్ణ, శ్రీనివాసులు , సలాం ఖాన్,గంగాధర్ ,కూటమి నాయకులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు



శింగనమల, మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తహేరున్నిసా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృ సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం కింద హై రిస్క్ కు గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు, ఉచితంగా ల్యాబ్ టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత స్కానింగ్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 77మంది గర్భవతులు పాల్గొనడం జరిగింది. గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, మరియు సమతుల్య ఆహారం, కాల్షియం ఐరన్ టాబ్లెట్ ల మల్టీ విటమిన్ యొక్క ప్రాధాన్యత, డెలివరీ వెళ్లేటప్పుడు తప్పనిసరిగా 108 వాహనాన్ని వినియోగించుకోవాలని, కాన్పు అయ్యి తిరిగి వచ్చేటప్పుడు తల్లి బిడ్డ వాహనాన్ని వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసుపుల బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో గర్భవతులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపుల హరినాథ్ రెడ్డి, పి హెచ్ ఎన్ లక్ష్మమ్మ, సూపర్వైజర్ సత్యనారాయణ శాస్త్రి, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుశ లవ భూ బాధిత రైతులకు న్యాయం చేయండి

## – ప్రజా సంఘాలు వామపక్షాలు డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని పాండురంగ నగర్ లో గల శ్రీ కనకదాసు కళ్యాణమండపం లో కెవిపిఎస్ రమణ, భూ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కుశలవ భూభాదిత రైతులకు సంఘీభావంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేపాక్షి మండలం కొండూరు, కొర్లకుంట పరిసర ప్రాంతంలో దళితుల అసైన్డ్ భూములను 2015 నుండి 2019 మధ్యకాలంలో ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు నిరక్షరాస్యులైన దళితుల యొక్క భూములను చట్ట వ్యతిరేకంగా కుశలవ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అను సంస్థకు కట్టబెట్టడం జరిగింది . ఇందులో దాదాపు 150 మంది రైతులకు అటువంటి 250 ఎకరాలు అడ్డదారిలో వివిధ రూపాల్లో దురాక్రమణ జరిగింది. ఈ విషయంపై సుమారు నాలుగు సంవత్సరాల నుండి ఈ రైతులు మా భూములు మాకు ఇప్పించండి అని వివిధ రూపాల్లో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు అంతేకాకుండా న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించడం జరిగింది. ఇటీవల న్యాయస్థానంలో కూడా వీరికి అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉందని తెలుసుకొని కుశలవ సంస్థకు అనుకూలంగా ఉన్నటువంటి కొంతమంది ప్రజాప్రతినిధులు వారి ప్రోత్సాలంతో అధికారులు బాధిత రైతులపై తప్పుడు కేసులు బనాయించాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై బాధితులు ప్రజా సంఘాల నాయకుల ముందు గోడు వెల్లబోసు కోవడం తో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాధిత రైతుల పోరాటానికి మా అందరి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మీ భూములు మీకు వచ్చే అంతవరకు మీకు వెన్నంటి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సాకే హరి, బహుజన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జడ్పీ సీన, లైఫ్ వరల్డ్ ఉదయ్, ముస్లిం నగారా ఉమర్ ఫరూక్ ,సిపిఐ వినోద్ కుమార్, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, చైతన్య గంగిరెడ్డి, పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ బాబావలి, ఏఐటియుసి మారుతి రెడ్డి, కార్మిక నాయకుల రవికుమార్, రైతు సంగం నాయకులు చలపతి పాల్గొన్నారు.

# ఘనంగా గంధం వేడుకలు..



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఖబ్రస్థాన్ లో వెలసిన హజరత్ సయ్యద్ పీర్ ఖాద్రి వారి 63వ గంధం వేడుకలు బుధవారం వారి శిష్య బృందం వారు ఘనంగా నిర్వహించారు. గంధం వేడుకల కోసం ఆదోని నుంచి హజరత్ సయ్యద్ పీర్ ఖాద్రి వారి శిష్యులు ప్రత్యేక వాహనంలో వచ్చారు. అందరి సమక్షంలో స్వామివారికి దంధాన్ని సమర్పించారు. అనంతరం గౌసియా మసీదు మౌలానా షాహిద్ రజా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హజరత్ సయ్యద్ పీర్ ఖాద్రి కుమారులు అయినటువంటి సయ్యద్ మదూమ్ హుస్సేన్ వారి సూచనల మేరకు ఈ వేడుకలను నిర్వహించామన్నారు. హజరత్ సయ్యద్ పీర్ ఖాద్రి హిందూపురం పట్టణంలో ఉపాధ్యాయుడిగా సేవలను అందించారు. వీరి కుమారులు అయినా సయ్యద్ మదూమ్ హుస్సేన్ పట్టణం లోని ఈసీఎం (ఇప్పుడు ఎంజీఎం) ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను పూర్తి చేసి, ప్రఖ్యాత భూ శాస్త్రవేత్త ఉన్నారు. గతంలో జరిగిన అంటార్కిటికా యాత్రలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని భారత రాష్ట్రపతిచే సత్కరించబడిన మొదటి వ్యక్తి అన్నారు. ఇప్పటికీ భూ శాస్త్రం పై హైదరాబాద్‌లో జరుగుతున్న పరిశోధనలో చురుకుగా పాల్గొంటున్నారు. హజ్రత్ సయ్యద్ పీర్ ఖాద్రి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. గంధం వేడుకల్లో పాల్గొన్న వారందరికీ గౌసియా మసీదు ముతువల్లి రహమతుల్లా సేట్ మసీదులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో శిష్యులు జిలాన్, రెహమాన్ భాష, హాయిలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌల, సెక్రెటరీ రెహమాన్, ట్రెజరర్ షబ్బీర్, ఇస్మాయిల్, జబివుల్లా, సమీర్, ఫారూఖ్, బాబా ముస్లింలు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణంకు విరాళం

కూడేరు మేజర్ న్యూస్ : .కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన కోటన్ కారి శంకర్ రావ్,సూర్య కారి చంద్ర శేఖర్ సూర్య కారి పుష్ప లత బాయి వీరి కుమారులు సోమదేవ్ రావ్, రుద్రదేవ్ రావ్ కుటుంబ సభ్యులు శ్రీమతి కీర్తి శేషుల కోటన్ కారి లలిత బాయి జ్ఞాపకార్థం 25,116/- ఆలయ రథ నిర్మాణం నిర్వాహకులు కరణం నాగరాజుకు సోమవారం ఆలయ సన్నిధిలోఅందచేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. ఈనెల 12వ తారీకు జరిగే శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవానికి నూతన రథ నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఆలయ పూజారి మహేశ్ స్వామి వారి కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటన్ కారి శంకర్రావు , సూర్యకారి చంద్రశేఖర రావు, సూర్య కారి పుష్ప లత బాయి, వీరి కుమారులు సూర్య కారి , సోమ దేవ్ రావ్,రుద్ర దేవ్ రావ్ కరణం నాగరాజు, కుమ్మర వెంకట్ రాముడు, అంకే రమేష్, అచ్చుకోలా సూరి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్,కి ఘన నివాళులు..

## – వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..

కూడేరు మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆఫీసు ఎదురుగ ఉన్న కీర్తిశేషులు ఫాదర్ వెన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగ బుధవారం విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఓ.పెద్దన్న వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలువారికి ఫాదర్ ఫెదర్ ఎంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ సమాజంలో చీకటిలో ఉన్న అట్టడుగు వర్గాల వారిని వారి కుటుంబంలో ఒక దివ్య జ్యోతి లాగా వెలుగులు నింపాడని ఆర్ డి టి సంస్థ ద్వారా అనంతపురం ఉమ్మడి జిల్లాలో, ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వాలకు దీటుగా పేద ప్రజలకు సహాయం అందించడం జరిగిందని ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలోఎం.ఆర్.పి.ఎస్,, ఎం ఎస్ పి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు ఎమ్మార్పీస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి,పద్మ జిల్లా ప్రధాన కార్యదర్శి,రేకులకుంటరామాంజనేయులు ఎంజెఎఫ్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.





## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని... 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన పురం జన సైనికులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లోని స్కూల్ లో అగ్నిప్రమాదంలో గాయపడటం చాలా దురదృష్టకరం అని ఆపదలో ఉన్న కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిన పవన్ కళ్యాణ్ కుమారునికి ఇలా జరగటం చాలా బాధాకరం అని జనసేన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని హిందూపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సుగూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే బెంగుళూరు రోడ్డులో అయ్యప్ప స్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, మండల, అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, పట్టణ అధ్యక్షులు చక్రవర్తి, బొంచేరువు భాస్కర్, చలపతి, విజయ్ కుమార్, మణి ప్రియ, అంబేద్కర్ నగర్ శివ, మనోహర్, హనుమంతు, లింగరాజు, మౌలినాథ్, మణి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యేలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:టీడీపీ మండల కన్వీనర్ అశోక్ కుమార్ బుధవారం నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు , అనంతపురం పార్లమెంట్ ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు , మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి , మాజీ ఎమ్మెల్యే యమునిబాల , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్ బాబు , మాజీ జడ్పీటీసీ విశాలాక్షి , శింగనమల నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఘన సన్మానం.

### – మార్కెట్ యార్డు నూతన కమిటీకి ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి అభినందనలు..

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద బుధవారం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డుకు నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస మూర్తి కలిసి వారిని అభినందించారు. అనంతరం. నూతనంగా ఎంపికైన మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ట్రేడర్స్, సభ్యులు తదితరులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును, గుండుమల తిప్పేస్వామిని, మరియు పార్టీ నేతలను వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మేలు చేసేలా పనితీరు ఉండాలని అదేవిధంగా పార్టీ తమపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని మార్కెట్ యార్డ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# పేదల చెంతకే నాణ్యమైన ఉచిత వైద్య సేవలు

## – సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం – ఎంపీపీ ఆది నారాయణ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా క్యాన్సర్ రహిత సమాజం గా తీర్చిదిద్దడానికి, నిరుపేదల చెంతకు ఖరీదైన నాణ్యమైన వైద్య సాయాన్ని ఉచితంగా అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో ఉచిత వైద్య కేంద్రాలను నిర్వహించినట్లు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. బుధవారం హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, సి ఐ ఓ ఎన్ క్యాన్సర్ క్లినిక్, ఎంజీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ సూచనల మేరకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హాస్పిటల్ అండ్ వీల్స్ పేరిట ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దీర్ఘకాల, ప్రాణాంతక వ్యాధుల చికిత్స నిరుపేదలకు భారంగా మారిందని, ప్రతి నిరుపేదకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి, మారుమూల గ్రామాలలోని నిరుపేదలకు స్థానికంగా కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలి అనే ఆశ యంతో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, పట్టణాలకే పరిమితమైన కార్పొరేట్ వైద్య సేవలను నిరుపేదలు ఉచితంగా పొందే అవకాశం కల్పించడం జరిగింద న్నారు, దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు, రోగులు వేలాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ ఆస్పత్రిలో పొంది వైద్య సేవలను ఉచితంగా పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆధునిక సాంకేతిక పరికరాలు, సుశిక్షితులు, ప్రసిద్ధులు అయిన వైద్య బృందం ఆధ్వర్యంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు



నిర్వహించి, అవసరమైన వారికి మేలైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్య పరిరక్షణ తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్ భారీనపడి ప్రతిఏటా పెద్ద సంఖ్యలో అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారు తద్వారా వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి . రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిర్ధారణ చికిత్స లు మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రోగాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుండి వందలాది మంది హాజరై వైద్య సహాయం పొందా రు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిర నిర్వాహకులు గోశాల సంఘమిత్ర, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ శశి, స్థానిక వైద్యులు రాజేంద్ర, వైద్య సిబ్బంది, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కో కన్వీనర్ సోమల ప్రకాష్, బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, రామాంజనేయులు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు

తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ లో భాగంగా బుధవారం డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ అశ్రిత గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 62 మంది గర్భవతులు వైద్య పరీక్షలకు హాజరు కాగా అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 12 మంది రక్తహీనత ఉన్న గర్భవతులను గుర్తించి ఐరన్ సుక్రోజ్ టీకా వేయడం జరిగిందన్నారు. అలాగే తొమ్మిది మందిని ఉచిత అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు కదిరికి పంపడం జరిగిందన్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు ఉచిత భోజనం సదుపాయం కల్పించిన మదర్ తెరిస్సా థెరిస్సా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్వాహకుడు మన్సూర్ మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి ప్రతి నెల తొమ్మిదో తేదీ నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నరసింహుడు, ఎంపీడీవో రామా నాయక్, ప్రభుత్వ వైద్య అధికారి



అల్తాఫ్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ మన్సూర్ చిన్నతనం నుంచే సేవా కార్యక్రమాలు చేయడం చాలా మంచి కార్యక్రమాన్ని అదే విధంగా వారి ఫ్రెండ్స్ కూడా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తలుపుల లో ఉండే ప్రభుత్వ ఆస్పత్రికి గోడ గడియారం మదర్ తెరిసా ఫ్రెండ్స్ ఆధ్వ ర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీను, వైద్య సిబ్బంది ప్రభాకర్, పంచాయతీ సెక్రెటరీలు అనిల్, మదర్ థెరిస్సా ఫ్రెండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య.

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వంగలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి(53)అప్పుల బాధతో మంగళవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్ ఐ రంగడు యాదవ తెలిపిన వివరాల మేరకు గణపతి పల్లి గ్రామ సమీపంలోని సోలార్ కంపెనిలో పని చేస్తున్న శ్రీనివాస రెడ్డి కొత్త ఇంటి నిర్మించేందుకు పెద్ద మొత్తంలో అప్పు చెయ్యడంతో అప్పుల బాధ తాళలేక ఇంటి పై నిర్మించిన రేకుల షెడ్డులో దూలానికి తాడుతో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధయించారు. భార్య బాగ్యమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు



చేసినట్టు ఎస్ ఐ తెలిపారు. మృతు నికి భార్య, కుమార్తె ,కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పో వడంతో ఆ కుటు ంబం లో విషాద ఛాయలు అమలు కొన్నాయి.

## శ్రీపతి లేని లోటు పూడ్చలేనిది

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీపతి రూపంలో ప్రజాసైన్స్ ఉద్యమం ఒక విలువైన కార్యకర్తను కోల్పోయిందని, ఆయన లేని లోటు పూడ్చలేనిదిని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో సంగమేష్ నగర్ లోని కార్యాలయంలో బుధవారం శ్రీపతి సంతాప సభను రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శాస్త్రీయ దృక్పథం కోసం జరిగిన ప్రజాసైన్స్ ఉద్యమంలో శ్రీపతి చాలా చురుకుగా పాల్గొనేవారిని అనేక బాధ్యతలను కూడా నిర్వహించి జెవివి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. s ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రంగన్న , ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రమ్మ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లింగమయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్,జెవివి జిల్లా నాయకులు డాక్టర్ పి.ప్రసూన,హమ్మద్ జిలాని,రామిరెడ్డి వీరరాజు,తిరుపాలు,ముత్యాలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాధా,గోపాల్,ఘవేంద్ర

### 11న మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతి బాపూలే 199 వ జయంతి వేడుకలను ఈనెల 11న జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని కుష్బూ కొఠారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11న ఉదయం 9:30 నిమిషాలకు జిల్లా పరిషత్ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పుష్ప మాలలతో నివాళులు, 10 గంటలకు జిల్లా కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్ లో జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి, ఈ డబ్ల్యూ ఎస్, కాపు లబ్దిదారులకు సబ్సిడీ రుణాల యూనిట్లు మంజూరు ఉత్తర్వులను అందచేయనున్నట్లు డిడి తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ, అధికారులు, అనధికారులు, బీసీ సంఘాల నాయకులు, ప్రజలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# ఇటుకలపల్లిలో ఘర్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఇటుకలపల్లిలో బుధవారం ఉదయం ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పూల నాగరాజు, మల్లికార్జున, మహేష్ అనే ముగ్గురు వ్యక్తులపై అదే గ్రామానికి చెందిన నాగలింగ, నారాయణస్వామి తో పాటు మరికొంతమంది రాళ్లు కట్టలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. భూమి స్థలం వివాదం నేపథ్యంలో ఇరువు వర్గాలవారు ఈ సమస్యకు సంబంధించి కోర్టులో నడుస్తున్న నేపథ్యంలో జెసిబి తో చదును చేసేందుకు మరో వర్గం వారు వచ్చారు దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా వారు పూల నాగరాజు మల్లికార్జున మహేష్ లపై దాడి చేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రెయిన్‌బో పాఠశాలలో క్రీడా వార్షికోత్సవం




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గౌరవనీయులు శ్రీ జయసింహ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఐ మల్లికార్జున్ రెడ్డి , సత్యసాయి జిల్లా స్పోర్ట్స్ ఇన్చార్జి నరసింహ నాయక్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విచ్చేసి శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని కలిగించడానికి ఆటలు మనిషి జీవితంలో ముఖ్య భాగం అన్నారు. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థినీ, విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని, అదే విధంగా ఆలోచన ను ఆచరణగా మార్చుకోవాలని, అందుకు ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది వారు తమ సందేశాన్ని విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఆటల లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలతో పాటు ఇంగ్లీష్ గ్రామర్ లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి అందించడం జరిగింది. రెయిన్బో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ నుఈ సందర్భంగా ముఖ్య అతిథులు, ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ పక్వాడతో అవగాహన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: నగరం లోని అనంతపురం అర్బన్ అంగన్వాడి కేంద్రాల పరిధి లో బుధవారం పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషన్ పక్వాడ ఇందులో భాగంగా స్కూల్ ఆశా స్కూల్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీ హర్ష రెనాల్ట్, డాక్టర్ పి మనీషా, సిడిపిఓ లలితమ్మ, సూపర్వైజర్ విష్ణువర్ధని అంగన్వాడీ వర్కర్లు తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొనడం జరిగినది. అంగన్వాడి వర్కర్ నక్షత్ర, లక్ష్మీ నరసమ్మ పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మకు ఆహ్వానం

రోళ్ల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో కొత్త తిరుపతి గా ప్రసిద్ధి చెందిన శ్రీవేంకటేశ్వర స్వామి 12 వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆలయ ధర్మకర్త గోవిందరాజు, చంద్రశేఖర్ రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవితమ్మను ఆహ్వానించారు. పెనుకొండ పట్టణంలోని మంత్రిసవితమ్మ నివాసం వద్ద బుధవారం ఆమెను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా మంత్రి సవితమ్మ కు వారు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా కుంభాభిషేక కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి సవితమ్మ ను కరపత్రాలు ఇచ్చి వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గోవిందరాజులు, మడకశిర షిర్డీ సాయిబాబా ధర్మకర్త విశ్రాంత ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి,బిజెపి కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్,. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామక్రిష్ణ పాల్గొన్నారు.



# అనంత పేదల ప్రజల గుండెల్లో ఫెర్రర్ చెరగని ముద్ర

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆర్ డి టి సంస్థ స్థాపించి అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు విశేష సేవలు అందించి.. జిల్లా పేద ప్రజల గుండెల్లో సరేగాని ముద్ర వేసుకున్నారని దళిత సంఘాల నాయకులు కొనియాడారు.

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్య అతిథి గా విశాల ఫెర్రర్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. .అనంతరం ఏపీ యం.ఆర్.పి.యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.యస్ రమేష్ బాబు మాట్లాడుతూ పాదర్ విన్సెంట్ పెర్రర్ 1969 వ సంవత్సరం లో అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సంస్థను స్థాపించి పేద వర్గాల ప్రజల కష్టాలను చూసి వారి జీవితాలను మార్చాలి అనే దృఢమైన సంకల్పముతో ముందుకు అడుగు వేసి సేవలు అందించారని కొనియాడారు.అనంతపురం కరువు జిల్లా కావడం తో తినడానికి తిండి లేకపోతే వారికి కూడు,గుడ్డ,ఇల్లు ఇవ్వడం కాకుండా వారి అవసరాలు అన్ని తీర్చిన గొప్ప మహనీయుడు పాదర్ విన్సెంట్ పెర్రర్ అని కొనియాడారు. ఆయనే అనంతపురం జిల్లాకు రాకపోయి ఉండింటే పేద బడుగు బలహీనర్గాల ప్రజలు విద్యార్థులు రైతులు అందరూ చీకటిలోనే బ్రతికే పరిస్థితి అని అన్నారు. ఎస్సి, ఎస్టి,బీసీ పేద విద్యార్థులందరికీ ఉచిత విద్యను అందించడం లో ముందడుగు వేచి సామంతుల పిల్లలతో పాటు పేద విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించి ప్రోత్సహించారని కొనియాడారు. పొదుపు మహిళా సంఘాలను సైతం బలోపేతం చేసి వారు నైపుణ్యం వైపు వారి సొంత కాళ్లపై వారు నిలబడి జీవనం సాగించే విధంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఏపీ యం ఆర్ పి యస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు డా. అక్కులప్ప, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# అనంత ప్రజల ఆపద్బాంధవుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105 జయంతి సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి దళిత సంఘాల నాయకులు బుధవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువు, పేదరికంతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో ఫాదర్ ఫెర్రర్ ఆర్డిటీ సంస్థను స్థాపించి.... ప్రభుత్వాలు చేయలేని సేవలను ప్రజలకు ఉచితంగా అందించి అనంత ప్రజల ఆపద్బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా జిల్లా పేదలకు ఉచితంగా విద్యా ,వైద్యము, గృహ నిర్మాణాలు చేపట్టారని, వ్యవసాయములో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఫెర్రర్ చేసిన సేవలను అనంతపురం జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎం ఎస్ ఎఫ్ ప్రభాకర్, ఎర్రి స్వామి,ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణిస్తున్న బస్సులో నుంచి మహిళ కింద పడి మృతి



చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎర్ర కొండ అటవీ నర్సరీ సమీపంలో బుధవారం బాలాజీ ప్రైవేటు బస్సులో నుంచి కిందపడి నేసే ఆది లక్ష్మమ్మ (58) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాలు.. పాత చామలపల్లి గ్రామ వాసి ఆదిలక్ష్మమ్మ కుటుంబీకులు గత 20 సంవత్సరాలుగా ముదిరెడ్డిపల్లి లో నివాసం ఉంటున్నారు. ఇటీవల అక్క, బావ లను శ్రీరామ నవమి పండగ కు ఆహ్వానించి, పండుగ ముగించుకొని తిరిగి స్వగ్రామానికి అక్క బావ లను వదిలి ముదిరెడ్డిపల్లికి వెళ్లడానికి బాలాజీ ప్రైవేటు బస్సులో ప్రయాణిస్తుండగా ఎర్ర కొండ అటవీ ప్రాంతం నర్సరీ సమీపంలోని మలుపులో బస్సు అతి వేగంగా రావడంతో డోర్ ఎదురుగా ఉన్న సీట్లో నుంచి అదుపుతప్పి కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ పరారయ్యాడు.

# వైభవంగా గొర్ల హత్తి మారెక్కదేవి ఉత్సవం

గుడిబండ,మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో వెలసిన గొర్ల హత్తి మారెక్క దేవి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు మహిళలు అమ్మవారికి పెద్ద ఎత్తున జ్యోతులు మోస్తూ, అమ్మవారిపై తమకున్న భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం అర్చకులు అమ్మవారికి మహా మంగళ హారతి ఇచ్చి అక్కడకు వచ్చిన భక్తులకు మహిళలకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పట్టు రైతు సంఘం అధ్యక్షులు సోము కుమార్, ఎమ్ ఆర్ మూర్తి, జనవడుకు లక్ష్మన్న, శీను, తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి విగ్రహం వద్ద ఏర్పాట్ల కోసం విరాళం



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం ధనాపురంలోని కొత్తగా నిర్మిస్తున్న వాల్మీకి విగ్రహానికి గ్రిల్ వర్క్ కోసం దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు బిజెపి నాయకులు పరిగి వేణుగోపాలరావు గారు తన వంతు సాయంగా 25 వేల రూపాయల చెక్కును శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ స్వామి సమక్షంలో వాల్మీకి కమిటీ సభ్యులకు అందజేశారు ,ఈ కార్యక్రమంలో ధనాపురం ఎక్స్ జెడ్పిటీసి సూర్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు ఎన్ ఎల్ మూర్తి, కొండూరు శివ, ఎస్ ఎన్ మూర్తి, 108 మూర్తి, నేతలపల్లిశీన , సంపత్, శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో జరిగే సమావేశానికి తరలి రండి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరుగు సమావేశానికి బుక్కపట్నం మండలంలోని వైఎస్సార్సీపీ కార్యకర్తలు తరలిరావాలని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఉదయం 9:30 గంటలకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆద్వర్యం లో జరిగే సమావేశానికి బుక్కపట్నం మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల వైయస్సార్ కుటుంబ సభ్యులు తప్పకుండా సమావేశానికి విచ్చేయాలని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.






## కొడిమి జర్నలిస్ట్ కాలనీలో 26 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం..

### - ఏపీడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ మచ్చ రామలింగారెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మచ్చా క్రికెట్ అకాడమీ లో ఈనెల ఏప్రిల్ 26వ తేదీ నుంచి జిల్లాలోని క్రికెట్ నేర్చుకోవాలని క్రికెట్ లో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆసక్తి ఉన్న చిన్నారులు జర్నలిస్టుల పిల్లలకు బాలురకు, మహిళా క్రికెట్ పై ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రత్యేక వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చైర్మన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. 10సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలలోపు ఉన్న యువకులందరూ ఈ ఉచిత క్రికెట్ శిక్షణలో పాల్గొనవచ్చునని అందరూ ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈనెల 22 లోపు కె.విజయరాజు జిల్లా కార్యదర్శి కి కొడిమి జర్నలిస్ట్ కాలనీలో అప్లికేషన్లు ఇవ్వాలి. 9490062555 ఇతర వివరాలకు సంప్రదించవచ్చునని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు.

## పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు.గర్భవతులకు, బాలింతలకు రెండవ రోజు అంశంలో భాగంగా 1000 రోజుల సంరక్షణ లో భాగంగా పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు.పెరుగుదల పర్యవేక్షణ, తల్లిపాల ప్రాముఖ్యత, ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత ,వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాల గురించి గర్భవతులకు, తల్లులకు, వివరించారు. గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసన వంటి వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ,ఎంపీడీఓ భాస్కర్ తహశీల్దార్ బ్రహ్మయ్య,సూపర్ వైజర్లు కౌసల్య, ధనలక్ష్మి, ఉమాదేవి, అంగన్వాడి సిబ్బంది భారతి,ప్రమీలా,అంగన్వాడీ ఆయాలు, గర్భవతులు ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్రర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### పెద్దవడుగూరు లో ఆర్డిటి సంఘ సభ్యుల ర్యాలీ



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ఆర్ డి టి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల కృషి చేయాలని ఆర్డిటి అసిస్టెంట్ డైరెక్టర్ సఫియా బేగం పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని పెద్దవడుగూరు తోపాటు పలు గ్రామాల్లో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్ డి టి ఎల్ నారాయణ తో పాటు సిఓ, సి డి సి సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయా గ్రామాల్లో సంఘ సభ్యులు ఉండేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉండి ల నుంచి వచ్చిన మొత్తాన్ని సమస్త విద్యతోపాటు పలు కార్యక్రమాలకు ఉపయోగించినట్లు ఏ టి ఎల్ నారాయణ తెలిపారు

## పెడబల్లి సమీపంలో ఆటో బోల్తా పడి.. మహిళ మృతి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామానికి చెందిన తలారి లక్ష్మీనారాయణ భార్య రాధ కూలి పనుల నిమిత్తం ఆటోలో వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పెడపల్లికి తీసుకురాగానే కుటుంబసభ్యులు మృతదేహాన్ని ఆటో డ్రైవర్ ఇంటి ముందు నుంచి ధర్నాకు దిగారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే రాధ మరణించడం జరిగిందని కుటుంబ సభ్యుల ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంత వరకు మృతదేహాన్ని తీసే ప్రసక్తే లేదని నిరసనకు దిగారు. రంగం లోకి దిగిన పోలీసులు కుటుంబసభ్యులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు.



# సైకో జగన్‌కి బుద్ధి చెపుతాం.

### - పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనుకోకుండా జరిగిన ఓ హత్యను వైకాపా అధినేత జగన్ సొంత రాజకీయ ప్రాబల్యానికి వాడుకోవాలని చూడటం అత్యంత నీచమైన చర్యగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అభివర్ణించారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఓ పోలీసు అధికారిపై చేసిన వ్యాఖ్యలను వారంలోపు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురంలోని జిల్లా తెలుగుదేశం పార్టి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో రామగిరి పర్యటనలో జగన్ వైఖరినని ఆయన తూర్పారబట్టారు. బిసి సామాజిక వర్గానికి చెందిన లింగమయ్య హత్య అనుకోని సంఘటన మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ సంఘటన పట్ల స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునితతో పాటు టిడిపి నాయకులు అప్పుడే తీవ్రంగా కండించడం జరిగిందన్నారు. దుర్ఘటనకు పాల్పడ్డ నిందితులను కేవలం 48గంటలోపే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. చట్ట ప్రకారం తమపని తాము చేసుకుపోయే సంపూర్ణ స్వేచ్ఛను పోలీసులకు కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. బిసి పోలీసు అధికారిపై జగన్ తక్షణమే తన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. వారం లోగా క్షమాపణ చెప్పకపోతే బీసీలను ఏకం చేసి జగన్ మీద యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. జగన్ పర్యటనలో ఆటంకాలు సృష్టించిన ఆ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అలాంటి వాటికి చెక్ పడిందన్నారు. టీడీపీ నేర రాజకీయాలను ప్రోత్సహించదన్నారు. ఏపార్టీ వారు తప్పుచేసిన చట్టం ప్రకారం పోలీసులు వ్యవహరిస్తారన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతోందన్నారు. బీసీ, ఎస్ సీ, ఎస్ టీ మైనారిటీలకు మేలు జరిగే పనులు ప్రారంభమయ్యాయని కాలవ వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ప్రసాద్ టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయదవ్ పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### - నగరంలోని తౌహీద్ మసీద్, గుల్జార్పేట మసీద్, చాందిని మసీద్, బహావుద్దిన్ మసీద్ లలో ప్రత్యేక సమావేశం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని యూజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని తౌహీద్ మసీద్, గుల్జార్పేట మసీద్, చాందిని మసీద్, బహావుద్దిన్ మసీద్ లలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో ఉలేమాలు ముస్లిం నేతల ప్రత్యేక సమావేశాన్ని ప్రజాసంఘాల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నేతల నేతృత్వంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్ళ నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన నేపథ్యంలో ప్రస్తుతం ముస్లిం లపై వారి ఆస్తులపై కన్నేసి ప్రత్యేకంగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ముస్లిం సమాజంపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తోందని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేసి దేశాన్ని పూర్తిగా నాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందని వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇందులో భాగంగానే రానున్న కాలంలో హిందువుల ఆస్తులపై కూడా వారు కాజేసే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు. దీంతో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకునేందుకు అన్ని వర్గాలు కలసికట్టుగా రావాలని వారు పిలుపునిచ్చారు. తమ ప్రధానమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ, డీఎస్పీ లకు అందజేశారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి వారు ప్రత్యేక కార్యచరణను ప్రకటించారు.

## వేధింపులకు పాల్పడుతున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోండి..

### - జేఎన్టీయూఏ ఉపకులపతి సుదర్శన్ రావుకు ఎస్ఎఫ్ఐ వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఫీజుల వేధింపులకు పాల్పడుతున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి డిమాండ్ చేశారు. బుధవారం జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫీజుల విషయంలో ప్రభుత్వ ఆదేశాలను సైతం ధిక్కరిస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గత రెండు వారాల క్రితమే సర్క్యులర్ జారీ చేశామని, మరోసారి కూడా జారీ చేస్తామని, అలాగే విద్యార్థుల పట్ల ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు సోము, నగర నాయకులు విజయ్, సాయి అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## డిఇఓ ప్రసాద్ బాబు.. ఏసి గోవింద్ నాయక్‌కు ఘన సన్మానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షలు.. మూల్యాంకనం విజయవం తంగా ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏసి గోవింద్ నాయక్ లను ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, బాలసుబ్రమణ్యం, మహబూబ్ ఖాన్, కలందర్, ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, ఆదిశేషయ్య, తిమ్మప్ప, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్, హెచ్ఎం పురుషోత్తం బాబు బాలాజీ నాయక్ తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.





## అన్నదానం మహాభాగ్యం...

### నిత్య సురభి ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అన్నదానం మహాభాగ్యమని నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి అన్నారు. బుధవారం ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు, ఆయన సతీమణి శ్రీలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో ప్రభుత్వాసుపత్రి, గురు సదన్ ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, లక్ష్మీనారాయణ, మణిదీప్, ఎల్.వి రంగారెడ్డి, టివిన్ అప్పాజీ, సురేంద్ర కుమార్, ఎస్బిఐ పెన్షనర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు జమ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు 8 వారాలుగా పెండింగ్ బిల్లులను వెంటనే జమ చేయాలని సిఐటియు నాయకులు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు, మండల నాయకులు పుష్పరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి ఎనిమిది వారాలైన కూలీలకు బిల్లులు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారు ప్రశ్నించారు. పని ప్రాంతాల్లో కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు, అధికారులు విఫలం చెందారని విమర్శించారు. కూలీలకు పనిముట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కూలీల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు ఓబులయ్య, రాజు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను అభినందించిన తెదేపా నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ :నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన బోయపాటి సుధాకర్ చౌదరినీ మండల తెదేపా నాయకులు గంగలకుంట రమణ , కిష్ట , చిదకొండ బీరన్న బుధవారం అభినందనలు తెలియజేసి సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆయనను కోరారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలో ని హెూ స గుడ్డం గ్రామంలో భక్తజన సందోహం నడుమ బుధవారం ఆంజనేయ స్వామి రథోత్సవం గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనమడుగు తేరుకు బ్రహ్మరథం పట్టిన భక్తులు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ తనయుడు యువ నాయకుడు కాల్వ భరత్, మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు హెచ్ కి హనుమంత్ రెడ్డి, వన్నూరు స్వామి, గాది లింగ, శివలింగ, పోలీసులు కృష్ణారెడ్డి, గంగన్న, నాగరాజు, నగేష్, రంగారెడ్డి, మల్లికార్జున, పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించి వారికి పలు సలహాలు,సూచనలు అందించామని తెలిపారు.ప్రతి గర్భిణీ మహిళ మూడవ నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ తీసుకోవాలని సూచించారు.ప్రతినెల క్రమం తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. వైద్యుల జాగ్రత్తలని పాటిస్తూ, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు అందరికీ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెల దాతలు ఎవరైనా సహకరించి అన్నదాన కార్యక్రమం చేపట్టడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ ,డాక్టర్ తేజస్విని, సూపర్వైజర్ నాగమ్మ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ , ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూస గుడ్డం ఆంజనేయ స్వామి రథోత్సవం

### - పాల్గొన్న వైసీపీ నాయకుడు మెట్టు విశ్వ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హెూ స గుడ్డం గ్రామంలో బుధవారం వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం గ్రామస్తులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి రథోత్సవంలో పాల్గొని మడుగు తెరును లాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచి సుదర్శన్ రెడ్డి, బూత్ కమిటీల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు సింగాడి మంజునాథ్, హెచ్ కి హనుమంత్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు..




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ చెన్నవరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ప్రపంచ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సారథ్యంలో ఏర్పాటు చేసిన భారత జాతీయ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం అమలును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మీపతి నాయక్, దక్షిత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.